నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 6-11-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :33 సంచిక:83 పేజీలు:68 వెల: రూ.1/-

నేటి కందం-నేటికి అందం

మేలుగ కీర్తి గడించుచు
గ్రాలగ క్రీడావనిన తెలంగాణా లో
బాలిక లుత్సాహమ్మును
తాలిమితో వచ్చి రస్మితా రగ్బీకై!!

(తెలంగాణా లోని 17 జిల్లాల నుండీ 28 బాలికల జట్లు "అస్మితా రగ్బీ" ఆట ఆడడానికి ముందుకు రావడం తో ఆట ఈరోజు ప్రారంభమైంది. ఇది తెలంగాణా లో బాలికలకు గల గొప్ప స్థాయి ని తెలియజేస్తున్నది.)


-రాధశ్రీ
సెల్:9494481210



చురక

వేదాలను దయ్యాలు
వల్లించుట బూటకం
పాలకుల ప్రజాస్వామ్య
పరిరక్షణ నాటకం.
విమర్శిస్తే ఎవరైనా
విద్రోహపు శక్తులా
సమర్థిస్తే ప్రభుత్వాన్ని
సకల దేశభక్తులా

-వేల్పుల నారాయణ
9440433475



ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

పట్టుదలతో చదివి.. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించాలి.

నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.



ములుగు నవంబర్ 5:(నేటి నిజం ప్రతినిధి): అభ్యర్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ఏటూరు నాగారం కేంద్రంలోని ఐటీడీఏ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల శిక్షణను మంత్రి పరిశీలించారు.

అభ్యర్థులతో నేరుగా మాట్లాడి శిక్షణ, వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించే లక్ష్యంతో అభ్యర్థులు సన్నద్ధం కావాలని సూచించారు. జిల్లాకు మరిన్ని పోస్టులు కేటాయించాలని ముఖ్యమంత్రితో మాట్లాడామని, అదనపు పోస్టుల కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. జిల్లా యువతకు శిక్షణ అందించేందుకు కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీఓతో చర్చించి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఐటీడీఏ ద్వారా గిరిజన అభ్యర్థులకు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభ్యర్థులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విశ్వ అకాడమీ ద్వారా కల్పిస్తున్న శిక్షణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోటీ రోజు రోజుకూ పెరుగుతున్నందున వచ్చే అవకాశంలో ప్రయత్నిద్దామనే ఆలోచనకు తావివ్వకుండా, ఈసారి పరీక్షల్లోనే విజయం సాధించాలనే పట్టుదలతో చదవాలని మంత్రి సూచించారు. కుటుంబ సమస్యలు, ఇతర ఇబ్బందులను ఈ రెండు, మూడు నెలలు పక్కనపెట్టి శిక్షణ, పరీక్షల సన్నద్ధతపైనే దృష్టి సారించాలని తెలిపారు. వసతి సౌకర్యాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రయాణ సమయం ఆదా అవుతుందని, ఆ సమయాన్ని చదువుకు కేటాయించాలని సూచించారు. కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల సాధనకు శారీరక దారుఢ్యం, మానసిక సామర్థ్యం రెండూ అవసరమని, శిక్షకులు అందిస్తున్న శిక్షణను శ్రద్ధగా అనుసరించాలని పేర్కొన్నారు. శిక్షణలో ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అభ్యర్థులకు తెలిపారు.

పరీక్షల్లో ప్రశ్నలను క్షుణ్ణంగా చదివి, ఇచ్చిన సమాధానాలను పరిశీలించి సరైన సమాధానాన్ని గుర్తించాలని మంత్రి సూచించారు. బహుళైచ్ఛిక ప్రశ్నల్లో సమాధానాలు ఒకేలా అనిపించే అవకాశం ఉన్నందున అయోమయానికి గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. తొలిసారి పరీక్ష రాసే అభ్యర్థులు మరింత జాగ్రత్తగా పరీక్షలు రాయాలని సూచించారు. గతంలో పరీక్షలు రాసిన అభ్యర్థులు తాము చేసిన పొరపాట్లను గుర్తించి, అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఒత్తిడికి లోనుకా కుండా ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని తెలిపారు.

అభ్యర్థులు బృంద చర్చలు నిర్వహించుకొని, ఒకరికొకరు పరస్పర చర్చల ద్వారా అవగాహన పెరుగుతుందని, చదివిన అంశాలు గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ దినపత్రిక చదవాలని అభ్యర్థులకు సూచిస్తూ, సమకాలీన అంశాలపైనా అవగాహన కల్పించాలని శిక్షకులకు తెలిపారు. తమకు అన్నీ తెలుసనే భావనకు తావివ్వకుండా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలని అన్నారు. ఉద్యోగం సాధించిన తర్వాత ఉన్నత పోస్టుల కోసం కూడా ప్రయత్నించాలని సూచించారు. సమస్యలు శాశ్వతం కావని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను, కుటుంబాల ఆశలను నెరవేర్చాలని కోరారు. అభ్యర్థులందరూ పోలీసు యూనిఫాం ధరించి, తాము పుట్టి పెరిగిన ప్రాంతంలో సేవలందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువత నేర్చుకున్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపు చ్చుకోవాలని మంత్రి సూచించారు. తొలిసారి పరీక్ష రాసే అభ్యర్థులు మరింత జాగ్రత్తగా పరీక్షలు రాయాలని సూచించారు. గతంలో పరీక్షలు రాసిన అభ్యర్థులు తాము చేసిన పొరపాట్లను గుర్తించి, అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకొని ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. ప్రతిరోజూ దినపత్రిక చదవాలని అభ్యర్థులకు సూచిస్తూ, సమకాలీన అంశాలపైనా అవగాహన కల్పించాలని శిక్షకులకు తెలిపారు. తమకు అన్నీ తెలుసనే భావనకు తావివ్వకుండా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలని అన్నారు. ఉద్యోగం సాధించిన తర్వాత ఉన్నత పోస్టుల కోసం కూడా ప్రయత్నించాలని సూచించారు. సమస్యలు శాశ్వతం కావని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను, కుటుంబాల ఆశలను నెరవేర్చాలని కోరారు. అభ్యర్థులందరూ పోలీసు యూనిఫాం ధరించి, తాము పుట్టి పెరిగిన ప్రాంతంలో సేవలందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

పర్యటన.. అభివృద్ధి పనులపై ఫోకస్



హైదరాబాద్, నవంబర్ 5(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (ఏవశ్రీజీనిణజీనిజీ అఓ ఖీవలజీ నిబిష్ఠ ఖీవటటఎ) నవంబరు 7, 8, 9 తేదీల్లో కొడంగల్‌లో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో సీఎం వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రూ.9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. రూ.46.08 కోట్లతో నిర్మించిన 10 ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 7వ తేదీన హకీంపేటలో మెగా రైతుమేళా, ఇండస్ట్రీయల్ ఎక్స్‌పోను ప్రారంభించనున్నారు. రైతుమేళాలో ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సీఎం ముఖాముఖి నిర్వహించనున్నారు.

పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. నవంబరు 8వ తేదీన స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. లగచర్ల ఇండస్ట్రీయల్ కారిడార్‌లో రూ.81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నారు. రూ.5,1060 కోట్లతో కొత్వాల్‌గూడ - నాచారం రేడియల్ రోడ్డు -2కు శంకుస్థాపన చేయనున్నారు. రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.1,410 కోట్లతో 223 బీటీ రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సంబంధించిన పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.118.80 కోట్లతో ఏర్పాటు చేసే 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. పోలీస్ స్టేషన్లు, ఆస్పత్రులు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 9వ తేదీన హకీంపేటలో భారీ రైతు బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. రైతు సభకు 10 జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో తన మూడు రోజుల పర్యటనలో అభివృద్ధి పనులు, వ్యవసాయం, వరిశ్రమలు, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

అక్రమంగా అండాల సేకరణ కేసు..

22 ఫెర్టిలిటీ సెంటర్లపై పోలీసుల ఆరా



హైదరాబాద్, నవంబర్ 5: హైదరాబాద్‌లో మహిళల నుంచి అక్రమంగా అండాలు సేకరించిన కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని మల్కాజ్‌గిరి సీపీ సుమతి (ఓజీశ్రీనిజీతీణతితీతి అఖ జాబీఎజీబిష్ఠతి) స్పష్టం చేశారు. నిందితుల దగ్గర హార్మోన్ల ఇంజక్షన్స్ గుర్తించామని, కానీ మహిళలకు వాటిని ఇచ్చారా లేదా అనేది ఇంకా తెలియదని తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. ఈ కేసు గురించి కీలక విషయాలను మీడియాకు సీపీ సుమతీ ఈరోజు (గురువారం) వెల్లడించారు.

అండాల డొనేషన్ కోసం ఏఆర్టీ సెంటర్ ద్వారానే ఫెర్టిలిటి సెంటర్‌కు సమాచారం వస్తుందని సీపీ సుమతీ చెప్పుకొచ్చారు. ఏఆర్‌టీ నుంచి అన్నిరకాల డాక్యుమెంట్‌లు సేకరించిన తర్వాత మిగతా ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఈ వ్యవహారంలో మూడు ఆస్పత్రుల పాత్ర ఉన్నట్లు గుర్తించామని అన్నారు. మూడు ఫెర్టిలిటి సెంటర్‌లపై సోదాలు చేశామని చెప్పారు. 22 ఫెర్టిలిటీ సెంటర్‌లతో ఏఆర్‌టీ సెంటర్‌లకు లింకులు ఉన్నాయని.. వీటి గురించి ఆరా తీస్తున్నామని తెలిపారు. మహిళలకు పెళ్లి కాకపోయినా జరిగినట్లుగా, భర్త లేకున్నా ఉన్నట్లుగా చెప్పి అండాలను సేకరించారని సీపీ సుమతీ పేర్కొన్నారు.

పెన్షనర్లకు సీఎంపీఎఫ్ సాంకేతిక వెసులుబాటు

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడెం ఏరియా జీఎం సీహెచ్ వెంకటరమణ

ఖమ్మం, నవంబర్ 5: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా పెన్షనర్లలో డిజిటల్ సాధికారత పెంపొందించేందుకు నిర్వహిస్తున్న 'డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 5.0'లో భాగంగా గురువారం సింగరేణి కొత్తగూడెం ఏరియా, రుద్రంపూర్‌లోని సీఈఆర్ క్లబ్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి యాజమాన్యం, బొగ్గు గనుల భవిష్యనిధి సంస్థ (సీఎంపీఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎంపీఎఫ్ పెన్షనర్లు, సీపీఆర్ఎంఎస్ కార్డుదారులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ నమర్పణ విధానంపై అవగాహన కల్పించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్-1 వంశీధర్ కుసుంబ, రీజినల్ కమిషనర్-2 ఎం. కనకమ్మ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శ్రీనివాస్, సులోచన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



ఈ నందర్భంగా జీఎం వెంకటరమణ మాట్లాడుతూ గతంలో లైఫ్ సర్టిఫికెట్ల డిజిటలైజేషన్ కోసం మాజీ ఉద్యోగులు నెట్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ ద్వారానే జీవన్ ప్రమాణ్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించుకునే వెసులుబాటు కల్పిస్తూ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.

ఈ సాంకేతిక సదుపాయాన్ని అభి వృద్ధి చేసిన సీఎంపీఎఫ్ అధికా రులకు, సంబంధిత బృందానికి సింగరేణి మాజీ ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు అందించే సూచనలు పాటించి ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్ ద్వారానే లైఫ్ సర్టిఫికెట్‌ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.

ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పెన్షనర్లు అప్రమత్తంగా ఉండాలని జీఎం సూచించారు. పెన్షన్ అప్‌డేట్ పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో నూ వెల్లడించవద్దన్నారు. అలాంటి ఫోన్ కాల్స్‌ను నమ్మి బ్యాంకు ఖాతాల్లోని నగదును కోల్పోవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా సంబంధిత సీఎంపీఎఫ్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

అనంతరం సీఎంపీఎఫ్ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా యాప్‌లో జీవన్ ప్రమాణ్ లైఫ్ సర్టిఫికెట్ నమర్పించే విధానాన్ని వివరించారు. ఇప్పటివరకు సర్టిఫికెట్ అప్‌డేట్ చేసుకోని పెన్షనర్లకు సింగరేణి, సీఎంపీఎఫ్ అధికారులు, సిబ్బంది వారి మొబైల్ ఫోన్ల ద్వారానే ప్రక్రియను పూర్తి చేసేందుకు సహకరించారు. 200 మందికి పైగా సీఎంపీఎఫ్ పెన్షనర్లు, సీపీఆర్ఎంఎస్ కార్డుదారులు పాల్గొని తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను విజయవంతంగా అప్‌డేట్ చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఎస్ఓటు జీఎం ఎం. గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, డీవైపీఎం జి. హరీష్, సీనియర్ పీఓ మజ్జి మురళి, కొత్తగూడెం ఏరియాలోని వివిధ గనుల సంక్షేమ అధికారులు, సంబంధిత సిబ్బంది, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, సీఎంపీఎఫ్ అధికారులు, సింగరేణి మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో గంజాయి సప్లై నెట్‌వర్క్ గుట్టురట్టు.. నిందితుల అరెస్ట్

హైదరాబాద్, నవంబర్ 5:: ఈగల్ ఫోర్స్, చౌటుప్పల్ పోలీసులు ఈరోజు (గురువారం) హైదరాబాద్‌లో జాయింట్ ఆపరేషన్ చేశారు. ఈ తనిఖీలో హైదరాబాద్ కేంద్రంగా గంజాయి అమ్ముతున్న అస్సాం గ్యాంగ్‌ను అరెస్ట్ చేశారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసి విచారిస్తున్నారు. ముఠా కీలక సూత్రధారి భాస్కర్ సహా ఐదుగురిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 24.7 కిలోల గంజాయి, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

ఒడిశా నుంచి గంజాయి తీసుకువచ్చి హైదరాబాద్‌లో ఈ ముఠా విక్రయిస్తోందని అధికారులు తెలిపారు. కొరియర్లు, ప్యాకర్లు, డెలివరీ నెట్‌వర్క్‌ను ప్రధాన నిందితుడు భాస్కర్ ఏర్పాటు చేసుకున్నాడు. గత 10 నెలల్లో సుమారు 400 కిలోల గంజాయి విక్రయించినట్లుగా పోలీసులు గుర్తించారు. గంజాయి వ్యాపారం ద్వారా రూ.1.8 కోట్ల అమ్మకాలు జరిపినట్లుగా ఈగల్ ఫోర్స్ అధికారులు వెల్లడించారు.

కుత్బుల్లాపూర్‌లోని సూరారం పోలీస్ స్టేషన్ పరిధి కైసర్ నగర్‌లో అక్రమంగా గంజాయి మొక్కల సాగు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అల్లాపూర్‌కు చెందిన వెల్డర్ ఎండీ అయాజ్ వ్యాన్ (54)గా నిందితుడిని గుర్తించారు. కైసర్ నగర్‌లోని ఓపెన్ ప్లాట్‌లో 5 అడుగులు, 4 అడుగుల ఎత్తు పెరిగిన 2 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు సూరారం పోలీసులు తరలించారు.

గాంధీభవన్‌లో సమావేశానికి దామోదర డుమ్మా.. వెనుదిరిగిన మహేశ్ గౌడ్

హైదరాబాబాద్, నవంబర్ 5: మంత్రి దామోదర రాజనర్సింహా, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మధ్య జరిగిన వివాదాన్ని పరిష్కరించేందుకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సిద్ధమయ్యారు. వీరిరువురినీ ఈరోజు గాంధీభవన్‌కు రావాల్సిందిగా పిలిచారు. అయితే తాను రావడం లేదంటూ మంత్రి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఢిల్లీ పంచాయతీపై చర్చించేందుకు గాంధీ భవన్‌కు రావాల్సిందిగా మంత్రి, ఎమ్మెల్యేను పీసీసీ చీఫ్ ఆదేశించారు. ఉదయం మంత్రితో, మధ్యాహ్నం ఎమ్మెల్యేతో మాట్లాడాలని నిర్ణయించారు. అసలు ఏం జరిగింది.. పరిష్కార మార్గం ఏంటి అనే దానిపై ఇద్దరితో విడివిడిగా మాట్లాడాలని భావించారు.మొదట పీసీసీతో భేటీకి దామోదర ఓకే చెప్పారు. దీంతో మంత్రితో సమావేశమయ్యేందుకు మహేశ్‌కుమార్ గాంధీభవన్‌కు వచ్చారు. పీసీసీ చీఫ్ వచ్చిన తర్వాత తాను రావడం లేదంటూ మంత్రి సమాచారం ఇచ్చారు. దీంతో దామోదర్ రాజనరసింహా రాకపోవటంతో గాంధీభవన్ నుంచి మహేశ్ కుమార్ గౌడ్ వెళ్లిపోయారు. ఎమ్మెల్యేను కూడా కలవకుండానే టీపీసీసీ అధ్యక్షుడు వెనుదిరిగారు.

అక్రమ ఫైనాన్స్ ముఠాలపై ఉక్కుపాదం: మల్కాజ్‌గిరి సీపీ సుమతి

అక్రమ ఫైనాన్స్ ముఠాలపై ఉక్కుపాదం: మల్కాజ్‌గిరి సీపీ సుమతి

హైదరాబాద్, నవంబర్ 05: అక్రమ ఫైనాన్స్ ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి స్పష్టం చేశారు. అక్రమ ఫైనాన్స్, అధిక వడ్డీలు, బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ ఫైనాన్స్, రుణాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠాకు చెందిన నలుగురు నిందితులను ఎన్ఓటీ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు కార్లు, 12 మొబైల్ ఫోన్లతోపాటు 25 ప్రామిసరీ నోట్లు, 22 ఖాళీ చెక్కులు, రెండు సేల్ డీడ్ల స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

అలాగే రూ.47,690 నగదు, రెండు పట్టాదారు పాస్ పుస్తకాలు సీజ్ చేశామని వివరించారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారని వెల్లడించారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. అక్టోబర్ 26వ తేదీన ముగ్గురిని అరెస్ట్ చేశామన్నారు. తా జా అరెస్టులతో నిందితుల సంఖ్య ఏడుకి పెరిగిందని చెప్పారు.

నిందితులపై ఎల్బీనగర్, నేరేడ్‌మెట్, కీసర పోలీస్ స్టేషన్ల పరిధిలో నాలుగు కేసుల నమోదయ్యాయని సీపీ సుమతి పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారు, వృద్ధులు, ఉద్యోగులు, వ్యాపారులే ఈ ముఠా లక్ష్యమని తెలిపారు. పరిచయస్తులు, మధ్యవర్తుల ద్వారా బాధితులకు వల వేస్తారని వివరించారు. భారీ మొత్తంలో రుణాలు ఇప్పిస్తామంటూ నమ్మించి ముందస్తు వడ్డీ పేరుతో భారీగా నగదు వసూళ్లు చేస్తారని చెప్పారు. హామీగా ఇచ్చిన రుణం మొత్తం ఇవ్వకుండా కొంత మొత్తమే చెల్లించి అదనపు నగదు వసూళ్లు చేస్తారని పేర్కొన్నారు.అసలు రుణం కంటే అధిక మొత్తానికి ప్రామిసరీ నోట్లు, బాండ్లు, ఖాళీ చెక్కులపై నిందితులు సంతకాలు తీసుకున్నారని వివరించారు. అప్పు చెల్లించినా పత్రాలు తిరిగి ఇవ్వకుండా అదనపు నగదు కోసం వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. డబ్బులు ఇవ్వకపోతే క్రిమినల్ కేసులు, భౌతిక దాడులు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.ఏఐ ఆధారిత క్యాన్సర్ గుర్తింపు యంత్రం కొనుగోలు చేయాలనుకున్న వృద్ధురాలైన మహిళా వైద్యురాలిని కూడా ఈ ముఠా మోసం చేసిందని మల్కాజ్‌గిరి సీపీ సుమతి వివరించారు. వైద్యురాలికి చెందిన స్కోడా, టయోటా ఇన్నోవా హైక్రాస్ కార్లను బలవంతంగా ఈ ముఠా స్వాధీనం చేసుకుందని తెలిపారు.

ఎన్నికల విధుల్లో విషాదం..

గుండెపోటుతో పోలింగ్ అధికారి మృతి

అమరావతి, నవంబర్ 5:ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికల్లో విషాదం చోటు చేసుకుంది. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలింగ్ అధికారి గుండెపోటుతో మృతి చెందారు. అనంతపురం జిల్లా కూడేరు మండలం కాడదారకుంటలో ఏపీవో గా విధులు నిర్వహిస్తున్న హరిత గౌడ్ కు గుండెపోటు గురయ్యారు.

దీంతో అతడిని కూడేరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. రాయదుర్గం మండలంలో టీచర్‌గా పనిచేస్తున్న హరితగౌడ్‌కు ఎన్నికల బాధ్యతలు అప్పగించగా గురువారం ఎన్నికల డ్యూటీలో ఉండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఏపీలో 582 జడ్పీటీసీ స్థానాలకు 2,169 మంది , 7,767 ఎంపీటీసీ స్థానాలకు 18,843 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

పర్యావరణ విధ్వంసానికి అజ్యం పోస్తున్న యుద్ధాలు !

(06 నవంబర్ "యుద్ధం, సాయుధ సంక్షోభాల్లో పర్యావరణ విధ్వంసాలను నివారించే అంతర్జాతీయ దినోత్సవం" సందర్భంగా)

యుద్ధాలు, సాయుధ సంఘర్షణలు అంటే మారణహోమమే. గాయపడిన సైనికులు, పౌర సమాజ అభాగ్యుల హాహాకారాలే. యుద్ధాల్లో ఆస్తుల ధ్వంసం, మౌళిక వసతుల వినాశనం తప్పనిసరి అని మనకు తెలుసు. యుద్ధాలు లేదా సాయుధ సంఘర్షణలు జరిగినపుడు ప్రపంచ మానవాళికి తెసిసేది మరణించిన వారి సంఖ్య, గాయపడిన ఆసుపత్రుల పాలైన ధ్వనుల వివరాలు, కూలిన భవనాలు, దెబ్బతిన్న మౌళిక వసతులు మాత్రమే ప్రచారంలోకి వస్తాయి. నగరాలు నెల మట్టం అవుతాయి. ఈ అపార నష్టాలతో పాటు యుద్ధాల వల్ల పర్యావరణానికి అపార నష్టాలు జరగడం కొనసాగుతున్నాయి. యుద్ధాలు జరిగినపుడు జల, వాయు, నేల కాలుష్యాలు నమోదు అవుతాయి. వ్యవసాయం కుంటుబడుతూ, ఆ ప్రదేశాల్లో ఆహార అభద్రత పెరుగుతుంది. జీవనోపాధులు పలుచబడతాయి. ఆకలి కేకలు పెరుగుతాయి. వలసలతో పర్యావరణ క్షీణత పెరుగుతుంది. అడవులు తరిగిపోతాయి. వన్యప్రాణుల నష్టం జరుగుతుంది. సహజ వనరులు లేదా గనులు విచ్ఛిన్నం అవుతాయి. చమురు పరిశ్రమలు దెబ్బతింటాయి. కలప, వజ్రాలు, బంగారం, విలువైన ఖనిజాల సంబంధ కార్యకలాపాలు దెబ్బతింటాయి.

యుద్ధాలు, సాయుధ సంఘర్షణల్లో పర్యావరణ దోపిడీని నివారించే అంతర్జాతీయ దినోత్సవం:

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.5 బిలియన్లు, అనగా 20 శాతం జనాభా సంఘర్షణల విష వలయంలో చిక్కి విలవిల్లాడుతున్నారు. గత ఆరు దశాబ్దాల్లో జరిగిన 40 శాతం సంఘర్షణల్లో పర్యావరణం అపార నష్టాలను మూటకట్టుకొని, రేపటి తరం ఆరోగ్యకర జీవితాలను ప్రశ్నార్థకం చేస్తున్న విషయాలను గుర్తించిన ఐరాస జనరల్ అసెంబ్లీ 2001లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 06 నవంబర్ రోజున "యుద్ధాలు, సాయుధ సంఘర్షణల్లో పర్యావరణ దోపిడీని నివారించే అంతర్జాతీయ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఫర్ ప్రివెంటింగ్ ది ఎక్స్‌ప్లాయిటేషన్ ఆఫ్ ది ఎన్విరాన్‌మెంట్ ఇన్ వార్ అండ్ ఆర్మ్డ్ కాన్‌ఫ్లిక్ట్)" పాటించడం అనవాయితీగా మారింది. యుద్ధాల సమయంలో పర్యావరణ వ్యవస్థల సహజత్వాలను కాపాడడం, సహజ వనరుల సుస్థిర నియంత్రణ చేయడం, శాంతి స్థాపన చర్యలు తీసుకోవడం, పర్యావరణ ఆరోగ్య సంరక్షణకు నిధులు కేటాయించడం లాంటి అంశాలను ప్రచారం చేయడం జరుగుతున్నది. ఈ మహత్తర బాధ్యతలను పౌర సమాజం, ప్రభుత్వాలు, సంస్థలు చేతులు కలిపి పర్యావరణ విధ్వంసం జరుగకుండా అడ్డుకోవాలి. శాంతి, భద్రత, సుస్థిరాభివృద్ధి, మానవాళి శ్రేయస్సును కాపాడడం, చట్టపరమైన రక్షణలు కల్పించడం, ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రపంచ స్థాయి సమన్వయం సాధించడం లాంటివి కొనసాగాలి. ప్రస్తుతం సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్-గాజా, అమెరికా/ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధాలు ప్రపంచ మానవాళిని, పర్యావరణాన్ని అతలాకుతలం చేయడం చూస్తున్నాం.

యుద్ధాలు జరిగినపుడు బాంబుల మోతలు మోగుతాయి. భూమాత సహజత్వం కాలుషితం అవుతుంది. రసాయన, హెవీ మెటల్ ప్రమాదాలు మీద పడతాయి. అడవుల విధ్వంసం జరుగుతుంది. మట్టి నాణ్యత మంటగలుస్తుంది. నీటి ఎద్దడి వెంటపడుతుంది. పేళని ల్యాండ్ మైన్స్ సమస్యలు ఉత్పన్నం అవుతాయి. మందుగుండు సామాగ్రి మట్టిని కలుషితం చేస్తుంది. యుద్ధాలతో దీర్ఘకాలిక సమస్యలు మానవాళిని తరుముతాయి. యుద్ధానంతరం కాలుష్య నివారణ అత్యంత ఖరీదు అవుతుంది. జీవ వైవిధ్యం దెబ్బ తింటుంది. ప్రజారోగ్యం మంటగలుస్తుంది. పర్యావరణ క్షీణత రేపటి బతుకులకు భరోసా పలుచబడుతుంది. ఈ భయానక విషయాలను గుర్తించి పౌర సమాజం, ప్రభుత్వాలు తగు చర్యలను తీసుకుంటూ పర్యావరణాన్ని కాపాడే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. యుద్ధాలను అంతం చేయడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. మానవ శ్రేయస్సు కేంద్రంగా మన ప్రతి అడుగు సన్మార్గం దిశగా పడాలి.



-మధుపాళీ
9949700037

అంతరిక్షంలో వాతావరణాన్ని ప్రభావితం చేసే సౌరశక్తిని

ఆదిత్య ఎల్1 నౌకలోని వీఈఎల్‌సీ ద్వారా సౌర విస్ఫోటన అసమాన విస్తరణ.. అంతరిక్ష వాతావరణంపై ప్రభావం చూపే అవకాశం

న్యూ ఢిల్లీ, నవంబర్ 5:సౌర విస్ఫోటనం, కొరోనల్ మాస్ ఎజెక్షన్ (సీఎంఈ) విస్తరణ స్వభావాన్ని వరిశీలించటంలో, దానిపై నూతన పరిజ్ఞానాన్ని పొందటంలో భారతదేశ తొలి అంతరిక్ష ఆధారిత సౌర పరిశీలన కేంద్రం ఆదిత్య ఎల్1 శాస్త్రవేత్తలకు సహాయపడింది. అంతరిక్ష వాతావరణ అధ్యయనాలకు, ఉపగ్రహాలు, సమాచార వ్యవస్థలపై దీని ప్రభావాలను తెలుసుకునేందుకు ఇది కీలకం.

సెప్టెంబరు 2023లో ప్రయోగించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం... ప్రస్తుతం సూర్యుడు-భూమి మధ్య ఎల్1 పాయింట్ వద్ద పనిచేస్తూ సూర్యుడిని నిరంతరం పరిశీలిస్తోంది. దీనిలో 7 పేలోడ్లు ఉంటాయి. వీటిలో ప్రధాన పేలోడ్ విజిబుల్ ఎమిషన్ లైన్ కొరోనాగ్రాఫ్ (వీఈఎల్‌సీ)... సౌర కరోనాను వివిధ విభాగాల్లో ఏకకాలంలో పరిశీలించేందుకు రూపొందించిన అంతర్గతంగా సూర్యబింబాన్ని కప్పి ఉంచే కొరోనాగ్రాఫ్.

ఆదిత్య ఎల్1లోని విజిబుల్ ఎమిషన్ లైన్ కొరోనాగ్రాఫ్ డేటాను నాసాకు సంబంధించిన ఎస్డీఓ అంతరిక్ష నౌక పరిశీలనలు, 3డీ మోడలింగ్ తో కలిపి... శాస్త్ర, సాంకేతిక విభాగంలోని స్వయంప్రతిపత్త సంస్థ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ) శాస్త్రవేత్తలు, సౌర విస్ఫోటకాల పూర్తి 3-డీ జ్యామితి, కదలికలను విజయవంతంగా పునర్నిర్మించగలిగారు.

ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్ లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం... గతంలో అనుకున్నట్లుగా సీఎంఈ సాధారణ సౌష్టవ బుడగ వలె సూర్యుని నుంచి బయటికి విస్తరించలేదని తొలిసారిగా తేలింది. బదులుగా ఇది అసమాన విస్తరణకు లోనై, అనూహ్య ఆకారాన్ని సంతరించుకుంది. సీఎంఈ విస్తరణలో వచ్చే ఈ వ్యత్యాసాలు భూమి వైపు ప్రయాణిస్తున్నప్పుడు దాని వేగాన్ని ప్రభావితం చేసి, అంతరిక్ష వాతావరణంలో అలజడికి కారణమవుతాయి.

కొరోనాలో అత్యధికంగా అయనీకరణం చెందిన ఐరన్ పరమాణువుల వల్ల ఏర్పడే 530.3 నానోమీటర్ల తరంగదైర్ఘ్య గ్రీన్ ఎమిషన్ లైన్‌లో స్పెక్ట్రోస్కోపీ ద్వారా పుట్టుకొస్తున్న సీఎంఈలను వీఈఎల్‌సీ అధ్యయనం చేస్తుంది. ఈ లైన్ ఎమిషన్ సుమారు 1.8 మిలియన్ కెల్విన్ ఉష్ణోగ్రత కలిగిన వేడి కొరోనల్ ప్లాస్మాను బంధిస్తుంది. ఈ ఎమిషన్ లైన్ తరంగదైర్ఘ్యంలో వచ్చే మార్పును డాప్లర్ షిఫ్ట్ అంటారు. దృష్టి రేఖ వెంట, సౌర డిస్క్‌కు సమీపంలో ఉండే ప్లాస్మా వేగానికి సంబంధించిన సమాచారాన్ని ఇది అందిస్తుంది.

ఈ ప్రత్యేక సామర్థ్యంతో కూడిన వీఈఎల్‌సీని, ఇస్రో గణనీయమైన మద్దతుతో హోసకోటెలోని క్రెస్ట్ క్యాంపస్‌లో ఉన్న ఐఐఏ ఎంజీకే మీనన్ లాబ్ ఫర్ స్పేస్ సైన్సెస్ రూపొందించి, తయారుచేసింది.

"ఆగస్టు 5, 2024న సంభవించిన సీఎంఈని మేం వీఈఎల్‌సీతో పాటు అలాగే నాసాకు చెందిన సోలార్ డైనమిక్స్ పరిశీలన కేంద్రం(ఎస్డీఓ)లోని అట్మాస్పిరిక్ ఇమేజింగ్ అసెంబ్లీ (ఏఐఏ) డేటాను ఉపయోగించి పరిశీలించాం" అని ఐఐఏలోని పీహెచ్‌డీ విద్యార్థి, ఈ అధ్యయన ప్రధాన రచయిత సౌరభ్ త్రిపాఠి వివరించారు. ఈ సీఎంఈ సూర్యుని పశ్చిమ అంచుకు సమీపంలోని క్రియాశీల ప్రాంతం నుంచి వెలువడింది. వీఈఎల్‌సీ అందించిన స్పెక్ట్రోస్కోపిక్ డేటాలో ఒక అసాధారణమైన డాప్లర్ నమూనా కనిపించింది. మన వైపునకు, మనకు దూరంగా కదులుతున్న ప్లాస్మా కారణంగా 'బ్లూవార్డ్', 'రెడ్-వార్డ్' షిఫ్టెడ్ ఉద్గారాలు ఏర్పడినట్లు స్పష్టమైంది.

"సీఎంఈ ఏకరీతిలో విస్తరించలేదని మా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. సీఎంఈ ఆకాశంలో ఎలా విస్తరించిందో ఏఐఏ చిత్రాలు బంధించగా, విస్తరిస్తున్న సీఎంఈ బుడగ మన వైపునకు, మనకు దూరంగా కదులుతున్న తీరును వీఈఎల్‌సీ వెల్లడించింది" అని ఐఐఏ సౌర ఖగోళ శాస్త్రవేత్త, ఈ అధ్యయన ప్రధాన రచయిత తన్మయ్ సమంత వివరించారు. ఈ పరిశీలనలన్నీ కలసి సీఎంఈ సాధారణ గోళాకార బుడగ వలె విస్తరించలేదని తేల్చాయి. బదులుగా, దాని అసమాన విస్తరణ, అనమాన ఆకారానికి దారి తీసింది.

"వీఈఎల్‌సీ గమనించిన అసాధారణ స్పెక్ట్రల్ నమూనాను అర్థం చేసుకోవటానికి, మేం విస్తరిస్తున్న సీఎంఈ 3-డీ జ్యామితీయ-చలన నమూనాను అభివృద్ధి చేశాం" అని ఐఐఏ సహ రచయిత జయంత్ జోషి తెలిపారు. సీఎంఈ అమరిక, అసమాన పార్శ్వ విస్తరణ, వీఈఎల్‌సీ గమనించిన స్పెక్ట్రల్ నిర్మాణాలను ఎలా ఉత్పత్తి చేయగలవో పరీక్షించేందుకు ఈ నమూనాను ఉపయోగించారు. సౌష్ఠవ విస్తరణతో కూడిన నమూనా, గమనించిన నమూనాను పునరావృతం చేయలేకపోయింది. బదులుగా, వంగిన సీఎంఈ అక్షం, అసమాన పార్శ్వ విస్తరణ నమూనా.. వీఈఎల్‌సీ గమనించిన వాటిని పోలిన స్పెక్ట్రల్ నమూనాను, కాలక్రమేణా మార్పు లను ఉత్పత్తి చేసింది. అంతరిక్షంలో ఉన్న టెలిస్కోప్‌ల నుంచి బహుళ కోణాల చిత్రాలపై పూర్తిగా ఆధారపడకుండా వాటి చలనాన్ని పునర్నిర్మించటానికి పరిశోధకులు ఈ టెక్నిక్‌ను ఇతర సీఎంఈలపై కూడా ఉపయోగించాలని ప్రణాళిక చేస్తున్నారు. దిగువ కొరోనాలో లోటును పూరించటంలోనే నమూనా అసలు ప్రాధాన్యత ఉంటుంది. ఇక్కడ సీఎంఈలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. కేవలం చిత్రాల ద్వారా మాత్రమే దృష్టి రేఖ వెంబడి వాటి చలనాన్ని పొందలేం.

చిత్రం:(ఎడమవైపు) భారత దేశ ఆదిత్య ఎల్1/ వీఈఎల్‌సీ (వెలుపలి భాగం, 1.05-1.5 సౌర రెడియై), నాసా ఎస్డీఓ/ఏఐఏ (లోపలి డిస్క్) డేటాను మిళితం చేసిన సూర్యుని కొరోనా సంయుక్త చిత్రం.(పైన కుడివైపు) విస్ఫోటనం సమయంలో రికార్డు చేసిన ఆదిత్య ఎల్1/ వీఈఎల్‌సీ స్పెక్ట్రా, ఉద్గారాల రెండు వేర్వేరు శాఖలను చూపుతుంది - ఒకటి చిన్న తరంగదైర్ఘ్యాల వైపు (మన వైపు కదులుతున్న ప్లాస్మా) మరొకటి పొడవుగా ఉన్న వైపు (దూరంగా కదులుతున్న ప్లాస్మా) - ఇది త్రిమితీయ, అసమాన సౌర విస్ఫోటనం స్పెక్ట్రల్ సంతకం.(క్రింద కుడివైపు) గమనించిన నమూనాను పునర్నిర్మించే మోడల్ స్పెక్ట్రా, అంతర్గత కొరోనాలో సీఎంఈ అసమాన పార్శ్వ విస్తరణను తెలియజేస్తుంది.

"ప్రారంభంలో సీఎంఈ అసమాన ఆకారం... సౌరగాలితో పరస్పరం ఎలా చర్య జరుపుతుందో, అంతరిక్షంలో ప్రయాణించేటప్పుడు నిరోధాన్ని అనుభవించటానికి ముఖ్యమైన ప్రభావాలను చూపుతుందో.. ఇలాంటి ప్రభావాలు సీఎంఈ వేగాన్ని, అంతిమంగా అది భూమికి చేరుకునే సమయాన్ని ప్రభావితం చేయగలవు" అని జోషి తెలిపారు.

బీఆర్ఈ సదస్సు, ఎక్స్‌పో - 2026లో ప్రపంచ సౌర సహకారానికి భారత్ కట్టుబాటును పునరుద్ఘాటించిన శ్రీ ప్రహ్లాద్ జోషి

న్యూ ఢిల్లీ, నవంబర్ 5:అంతర్జాతీయ సౌర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం, అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందేలా చూడటంలో భారత్ నిబద్ధతను కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ, విద్యాశాఖ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి పునరుద్ఘాటించారు. ఇక్కడ జరుగుతున్న భారత్ రెన్యువబుల్ ఎనర్జీ సమ్మిట్, ఎక్స్‌పో - 2026 సందర్భంగా ఈ రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీ ప్రహ్లాద్ జోషి మాట్లాడారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో అంతర్జాతీయ సౌర సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంలో భారత్ తన నిబద్ధతను నిలకడగా కొనసాగిస్తోందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. సాధికారత కోసం విద్యుత్, ఒకే సూర్యుడు - ఒకే ప్రపంచం - ఒకే గ్రిడ్ అనే సూత్రాలు ఈ ప్రయత్నాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) అధ్యక్ష పదవికి భారత్ వరుసగా మూడోసారి ఎన్నికైందని వెల్లడించారు.

ఈ దృఢమైన సంకల్పమే 2015లో అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) ఏర్పాటుకు భారత్, ఫ్రాన్స్ దేశాలను ఏకం చేసిందని ఆయన గుర్తుచేశారు. నేడు 130 దేశాలు ఐఎస్ఏ ఒప్పందంపై సంతకాలు చేసి సభ్య దేశాలుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల మధ్య అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించే శక్తిమంతమైన వేదికగా ఈ దార్శనిక ఆలోచన మార్పు చెందిందని పేర్కొన్నారు.

భారత్ రెన్యువబుల్ ఎనర్జీ (బీఆర్ఈ) సదస్సు, ఎక్స్‌పో - 2026ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2026 నవంబర్ 2న ప్రారంభించగా, నవంబర్ 5న ముగియనుంది. గత రెండు రోజులుగా, రాబోయే రెండు రోజుల్లో జరిగే చర్చలు సౌర ఇంధన రంగంలో కీలక ప్రాధాన్యాలను మరింత స్పష్టం చేస్తాయని శ్రీ జోషి తెలిపారు. సౌర ఇంధనంపై నిబద్ధతలను పెట్టుబడులుగా, భాగస్వామ్యాలను ప్రాజెక్టులుగా, ఆశయాలను ఆచరణాత్మక ఫలితాలుగా మార్చడంపై ఈ చర్చలు దృష్టి సారిస్తాయని పేర్కొన్నారు.

అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) ప్రాధాన్య లక్ష్యాలను ప్రస్తావిస్తూ, అత్యంత అవసరమైన ప్రాంతాల్లో సౌర విద్యుత్ విస్తరణకు ఆర్థిక సహకారం అందించడం కీలకమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఆఫ్రికాలో వికేంద్రీకృత పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులకు మార్గం సుగమం చేసేందుకు 200 మిలియన్ డాలర్లతో ఏర్పాటు చేసిన 'ఆఫ్రికా సోలార్ ఫెసిలిటీ' ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. అందరికీ అందుబాటు ధరల్లో సౌర విద్యుత్ అందించాలనే భారత్ నంకల్పానికి అనుగుణంగా, ముఖ్యంగా తగినంత విద్యుత్ సదుపాయాలు లేని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేందుకు సుమారు రూ.225 కోట్లు (25 మిలియన్ డాలర్లు) కేటాయించినట్లు తెలిపారు. ఈ విధానాన్ని ఆఫ్రికా ఖండవ్యాప్తంగా విస్తరించేందుకు 300 మిలియన్ డాలర్లతో ఏర్పాటు చేసిన 'నైజీరియా డిస్ట్రిబ్యూటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ఫండ్' ఒక నమూనాగా నిలుస్తుందని ఆయన వివరించారు.

సౌర విద్యుత్ ప్రజల జీవితాల్లో తీసుకురాగల మార్పును ప్రస్తావిస్తూ, విస్తృత స్థాయిలో ఆచరణాత్మక పరిష్కారాలను అందించడం ఎంతో ముఖ్యమని శ్రీ జోషి పేర్కొన్నారు. ఫిజీ, మడగాస్కర్, కొమొరోస్, సీషెల్స్ దేశాల్లో ఐఎస్ఏ సహకారంతో చేపట్టిన కార్యక్రమాలు సౌర విద్యుత్ ద్వారా ప్రజల జీవనోపాధిని, వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని ఎలా బలోపేతం చేయవచ్చో నిరూపిస్తున్నాయని తెలిపారు. ఆరోగ్య కేంద్రాలకు, పాఠశాలలకు విద్యుత్ అందించడం, స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాలు కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తుల శీతల నిల్వకు తోడ్పడటం వంటి చర్యలు ఇందులో భాగమని వివరించారు. చిన్న ద్వీప అభివృద్ధి చెందుతున్న దేశాల (ఎస్ఐడీఎస్) అవసరాలకు అనుగుణంగా, విస్తృత స్థాయిలో అమలు చేయగల నమూనాలను రూపొందించేందుకు ఐఎస్ఏ సమష్టి సౌర విద్యుత్, నిల్వ సామర్థ్యాల అవకాశాలను అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మారిషస్ నుంచి ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

సౌర విద్యుత్ ద్వారా 30 లక్షల మంది రైతులకు సాధికారత కల్పించడం, వ్యవసాయ క్షేత్రాల్లో సౌర ఫలకాల ఏర్పాటు (అగ్రి-పీవీ)ను విస్తరించడం కూడా ఎంతో ముఖ్యమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. సౌర విద్యుత్ ఆధారిత వ్యవసాయం ద్వారా సాగునీటి ఖర్చులను తగ్గించడంతో పాటు, రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించవచ్చని భారత్ చేపట్టిన ప్రధానమంత్రి - కుసుమ్ (పీఎం - కుసుమ్) పథకం నిరూపించిందని తెలిపారు. అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) ద్వారా ఈ నమూనాను సభ్య దేశాల్లో, ముఖ్యంగా ఆఫ్రికా దేశాల్లో అమలు చేసేందుకు తగిన విధంగా అనుసరణ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఇంధన మార్పు ప్రక్రియలో రైతులను కేంద్రబిందువుగా నిలవడమే ఈ ప్రయత్నాల లక్ష్యమని పేర్కొన్నారు.

జాతీయ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా 17 సౌర సాంకేతిక అనువర్తన వనరుల కేంద్రాల (సోలార్ టెక్నాలజీ అప్లికేషన్ రిసోర్స్ సెంటర్స్) ఏర్పాటు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ - సైన్ (ఆవిష్కరణలు, అమలు కోసం వ్యూహాత్మక కేంద్రం), కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఐఎస్ఏ అకాడమీ స్థాపన వంటి చర్యలను శ్రీ జోషి ప్రస్తావించారు. సౌర విద్యుత్ విస్తరణను వేగవంతం చేసేందుకు సంస్థాగత వ్యవస్థలను బలోపేతం చేయడం, నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను సమర్థంగా వినియోగించుకోవడంపై దృష్టి సారించినట్లు తెలిపారు.

సాంకేతిక రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న పురోగతి నేపథ్యంలో స్వచ్ఛ ఇంధనానికి ప్రాధాన్యం మరింత పెరుగుతోందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కృత్రిమ మేధ ప్రపంచ ఆర్థిక వ్యవస్థల స్వరూపాన్ని మారుస్తున్న తరుణంలో, అందుబాటు ధరల్లో విశ్వసనీయమైన, స్వచ్ఛమైన విద్యుత్‌ను అందుబాటులో ఉంచడం మరింత కీలకమైన వ్యూహాత్మక అవసరంగా మారుతుందని తెలిపారు.

సౌర ఇంధన భవిష్యత్తును ఉమ్మడి బాధ్యత, నిరంతర పెట్టుబడులు, సమష్టి కార్యాచరణతో నిర్మించుకోవాలన్న స్పష్టమైన సందేశం ఈ సదస్సు ద్వారా వెలువడిందని శ్రీ జోషి చెప్పారు.

భారత ప్రభుత్వం తరఫున అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) అధ్యక్ష బాధ్యతలకు వరుసగా మూడోసారి భారత్‌ను ఎన్నుకుని, తమపై విశ్వాసం ఉంచిన సభ్య దేశాలన్నింటికీ శ్రీ జోషి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఐఎస్ఏ సహాధ్యక్ష పదవికి ఫ్రాన్స్ మరోసారి ఎన్నికైన సందర్భంగా ఆ దేశానికి, ఆ దేశ మంత్రికి ఆయన అభినందనలు తెలియజేశారు.

భారత్ కొత్త పదవీకాలాన్ని ప్రారంభిస్తున్న నేపథ్యంలో పెట్టుబడులను సమీకరించడం, సౌర విద్యుత్ విస్తరణను వేగవంతం చేయడం, సమష్టి ఆశయాలను ప్రజలకు, దేశాలకు ప్రత్యక్ష ప్రయోజనాలు చేకూర్చే స్పష్టమైన ఫలితాలుగా మలచడంపై దృష్టి కొనసాగుతుందని శ్రీ జోషి తన ప్రసంగాన్ని ముగిస్తూ పేర్కొన్నారు. తమపై నిరంతరం విశ్వాసం ఉంచుతూ, భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్న సభ్య దేశాలన్నింటికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంతోష్ కుమార్ సారంగి, అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) డైరెక్టర్ జనరల్ ఆశిష్ ఖన్నా, ఫ్రాన్స్ పర్యావరణ మార్పు శాఖ సహాయ మంత్రి మాథ్యూ లెఫెవ్రే, డెన్మార్క్ వ్యాపార, పోటీ వ్యవహారాల శాఖ మంత్రి మార్టిన్ లిడెగార్డ్, సురినామ్ సహజ వనరుల మంత్రిత్వ శాఖ మంత్రి డేవిడ్ అబియామోఫో, సీషెల్స్ పరిశ్రమ, నంస్థల మంత్రిత్వ శాఖ మంత్రి గెరాల్డా తరుణంలో, అందుబాటు ధరల్లో డెసౌబిన్, శ్రీలంక ఇంధన మంత్రిత్వ శాఖ ఉపమంత్రి మహమ్మదు అర్కమ్ ఇలియాస్ పాల్గొన్నారు.



సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

సైబర్ మోసమైతే 1930కు ఫిర్యాదు చేయాలి : ఎస్పీ మహేష్ బి. గితే



కరీంనగర్, నవంబర్ 5: సైబర్ ఆర్థిక మోసాల నివారణ, సురక్షిత డిజిటల్ లావాదేవీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నవంబర్ నెలంతా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 'మీ డబ్బు.. మీ క్లిక్.. మీ నిర్ణయం' నినాదంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించే ముందు లబ్ధిదారుల వివరాలను ధ్రువీకరించుకోవాలని సూచించారు. నకిలీ పెట్టుబడి పథకాలు, ఆన్‌లైన్ ప్రకటనలు, నకిలీ కస్టమర్ కేర్ నంబర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీ, యూపీఐ పిన్, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. ఇతరుల సూచనలతో స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేయకూడదన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ ఆర్ఎస్ఐ జునైద్, సైబర్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కిరాణా వ్యాపారి దుర్మరణం

ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ప్రమాదం.. తలకు తీవ్ర గాయాలు

ఆదిలాబాద్, నవంబర్ 5: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం నాగాపూర్‌కు చెందిన కిరాణా వ్యాపారి జాదవ్ శైలు (58) గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై నార్నూర్ మండలం నాగల్‌కొండ వైపు వెళుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయారు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు నాగాపూర్ సర్పంచ్ కల్పన సునీల్ జాదవ్, ఓబీసీ మండల అధ్యక్షుడు మధుకర్ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శైలు మృతి పట్ల నాయకులు, గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'బీఆర్ఈ శిఖరాగ్ర సదస్సు, ప్రదర్శన-2026'... పాల్గొన్న అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పరిశ్రమ రంగ ప్రముఖులు

న్యూ ఢిల్లీ, నవంబర్ 5:'బీఆర్ఈ శిఖరాగ్ర సదస్సు, ప్రదర్శన-2026'లో రెండో రోజున "ది నెక్స్ట్ టెరావాట్" అంశంపై మంత్రులతో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి చర్చలో కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషీ, కేంద్ర విద్యుత్తు, గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్‌తో పాటు నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీపద్ యసో నాయక్ పాల్గొన్నారు. ఈ ఉన్నత స్థాయి చర్చను అంతర్జాతీయ సౌర కూటమి (ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్.. ఐఎస్ఏ), సీఈఈ డబ్ల్యూ, ఎనర్జీవా వెంచర్స్ కలసి ఏర్పాటు చేశాయి. రాబోయే దశాబ్ద కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్జాతీయ స్థాయిలో అమలు పరిచే ఉద్దేశంతో పునరుత్పాదక ఇంధన కార్యాచరణ ప్రణాళికకు రూపొందించారు. ఇది 2047 కల్లా అభివృద్ధి చెందిన భారత్ ('వికసిత్ భారత్')ను నిర్మించాలన్న భారత్ దార్శనికతకు అనుగుణంగా ఉంది.

ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన విస్తరణతో ముడిపడిన తదుపరి దశకు వేగాన్ని అందించడానికిగాను నాలుగు కీలక ప్రాధాన్య రంగాల పై దృష్టిని కేంద్రీకరించారు. ఆ నాలుగు ప్రాధాన్య రంగాలలో.. ఏకీకృత ఇంధన ప్రణాళిక, సరఫరా-నిల్వ, ఇంధన సంబంధిత మౌలిక సదుపాయాల కల్పనను విస్తరించడం, ప్రతికూలతలను దీటుగా ఎదుర్కొనే వ్యవస్థను రూపొందించడం, టెరావాట్ స్థాయి గల ప్రాజెక్టులు, తత్సంబంధిత ప్రణాళికలకు ఆర్థిక సహాయాన్ని అందించడం, సురక్షితం, తక్కువ ధరలో ఇంధనాన్ని ఉత్పత్తి చేసే లక్ష్యంతో డిజిటలీకరణ మార్గాన్ని అనుసరించడం, కృత్రిమ మేధ అండను వినియోగించుకోవడం.. ఉన్నాయి. చర్చల తరువాత ఇప్పటి నుంచి 2050వ సంవత్సరం వరకు అనుసరించవలసిన ఒక వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఇది 2047 కల్లా అభివృద్ధి చెందిన భారత్ ('వికసిత్ భారత్')ను నిర్మించాలన్న భారత్ దార్శనికతకు అనుగుణంగా ఉంది.

వద్దెనిమిది అవగాహన ఒప్పందాలను (ఎమ్ఓయూస్) ఓడిశా కుదుర్చుకుంది. వీటి మొత్తం పెట్టుబడి విలువ రూ. 1.17 లక్షల కోట్లు. ఈ కార్యక్రమంలో ఒడిశా ముఖ్యమంత్రి శ్రీ మోహన్ చరణ్ మాఝీతో పాటు ఉప ముఖ్యమంత్రి శ్రీ కనక్ వర్ధన్ సింగ్ దేవ్ పాల్గొన్నారు.

గోవాలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను స్థాపించే ఉద్దేశంతో ఒక ఎమ్ఓయూను గోవా పెట్టుబడి ప్రోత్సాహక, సౌకర్యాల కల్పన మండలి (గోవా-ఐపీబీ)తో బొండాడ గ్రూపునకు చెందిన బొండాడ ఇంజినీరింగ్ సంస్థ కుదుర్చుకుంది. దీనిలో భాగంగా సుమారు రూ.3,000 కోట్ల పెట్టుబడిని పెట్టాలని ప్రతిపాదించారు.

బీఆర్ఈ సమిట్, ఎక్స్‌పో-2026లో 130 కన్నా ఎక్కువ దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. వారిలో 40 మందికి పైగా మంత్రులే కాకుండా అనుభవజ్ఞ?లైన విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, ఆర్థిక సహాయ సంస్థలు, పరిశ్రమ రంగ ప్రముఖులు కూడా ఉన్నా1రు. కంట్రీ పార్ట్‌నర్స్ హోదాలో ఆస్ట్రేలియా, డెన్మార్క్, యూరోపియన్ యూనియన్, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, నార్వే, స్వీడన్, బ్రిటన్ పాలుపంచుకుంటున్నాయి. ఇది ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసుకొనేందుకు అవకాశాలను కల్పించడంతో పాటు స్వచ్ఛ ఇంధన సంబంధిత వేల్యూ చైన్‌లో పెట్టుబడి ప్రధాన భాగస్వామ్యాలను, సాంకేతిక భాగస్వామ్యాలను పెంపొందించేందుకు కూడా మార్గాన్ని సుగమం చేయనుంది.

పదమూడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా పునరుత్పాదక ఇంధన రంగంలో తమకు ఉన్న సామర్థ్యాన్ని, త్వరలో అమలు చేయదలుస్తున్న ప్రాజెక్టులను, తయారీ రంగంలో ఉన్న అవకాశాలను, అమలు చేస్తున్న ప్రత్యేక విధానాలను ఈ సదస్సులో కళ్లకు కడుతున్నాయి. దీంతో భారత్ అంతటా పెట్టుబడికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్న అంశం స్పష్టమవుతోంది.

సదస్సులో రెండో రోజున బ్లూంబర్గ్ఎన్ఈఎఫ్ సహకారంతో అభిప్రాయాల వెల్లడికి ఒక వేదికను ఏర్పాటు చేశారు. దీనికి 'వాట్స్ నెక్స్ట్: ఇన్నొవేటర్స్ ఐడియాస్ ఫర్ ఇండియాస్ ఎనర్జీ సెక్యూరిటీ, అజెండా 2047' అని పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో మొదటి దశను విజయవంతంగా పూర్తి చేశారు. సాంప్రదాయిక బృంద చర్చలకు భిన్నంగా, ఈ కార్యక్రమంలో అగ్రగామి నూతన ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, పారిశ్రామిక రంగ ప్రముఖులు పాల్గొన్నారు. వారు సాంకేతికత, ఆర్థిక సహాయం, విధాన రూపకల్పనతో ముడిపడిన సాహసిక, ఆచరణాత్మక ఆలోచనలను వెల్లడిస్తున్నారు. ఆయా ఆలోచనలు.. స్వతంత్ర భారతదేశం త్వరలో వంద సంవత్సరాల మజిలీకి చేరుకోనుండగా, దేశ ఇంధన వ్యవస్థ భావి రూపురేఖలను తీర్చిదిద్దడంలో తమ వంతు తోడ్పాటును అందిస్తాయని భావిస్తున్నారు. కార్యక్రమంలో ప్రసంగించిన వారిలో రిన్యూ వ్యవస్థాపకుడు, చైర్మన్, ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ సుమంత్ సిన్హా, సోలార్ స్క్వేర్ సహ వ్యవస్థాపకురాలు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రేయ మిశ్రా, సుజ్లాన్ గ్రూపు సహ వ్యవస్థాపకుడు శ్రీ గిరీశ్ ఆర్. తంతి, ఐఐటీ మద్రాసుకు చెందిన ప్రొఫెసర్ అశోక్ రఘుంరఘున్‌వాలాతో పాటు బ్లూంబర్గ్ఎన్ఈఎఫ్‌లో క్లీన్ పవర్ రిసర్చ్ విభాగ సారథి మెరెడిత్ అనెక్స్ ఉన్నారు.

భారతదేశంలో పునరుత్పాదక ఇంధన రంగ కార్యకలాపాల విస్తరణకు ఉత్పాదన సామర్థ్యం, ఇంధన నిల్వ, ఇంధన పంపిణీ నెట్‌వర్కులు, దేశీయ తయారీ, సహాయక మౌలిక సదుపాయాల కల్పనకు నిలకడగా పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ శిఖరాగ్ర సదస్సు ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు చెందిన ఆసక్తిదారు వర్గాలకు నవీన ఆర్థిక సహాయ నమూనాలను అన్వేషించడానికి, పెట్టుబడి భాగస్వామ్యాలను పటిష్ట పరుచుకోవడానికి, ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయడానికి తగిన పరిష్కారాలను కనుగొనే వేదికను అందిస్తున్నది.

మందులు, వైద్య పరికరాలు, సౌందర్య సాధనాలకు అధీకృత దిగుమతి కేంద్రాలను విస్తరించాలని ప్రతిపాదించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ

న్యూ ఢిల్లీ, నవంబర్ 5:ఔషధ నియమావళి-1945లో భాగంగా ఉన్న '43ఎ' నియమానికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఒక సవరణను ప్రతిపాదించింది. ఈ సవరణను మందులు, వైద్య ఉపకరణాలు, సౌందర్య సాధనాలను దేశంలోకి దిగుమతి చేసుకోవడానికి అనుమతించిన ప్రవేశ కేంద్రాల వ్యవస్థను విస్తరించదలచడానికి ప్రతిపాదించారు. దిగుమతి ప్రక్రియలను సులభతరం చేయడం, ఆధునిక రవాణా వ్యవస్థ (లాజిస్టిక్స్) సామర్థ్యాన్ని పెంపొందించడం, తిప్పి పంపే ప్రమాదాన్ని తగ్గించడం ప్రతిపాదిత సవరణ ఉద్దేశాలు.

మందులను దేశంలోకి దిగుమతి చేసుకోవడానికి అనుమతించిన ఓడరేవులు, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, రోడ్డు క్రాసింగులు, తదితర ప్రవేశ కేంద్రాలను గురించి ఔషధ నియమావళి-1945లో '43ఎ' నియమంలో పేర్కొన్నారు. దిగుమతికి సంబంధించిన ప్రక్రియలలో అవసరమైన మార్పుచేర్పులు చేయడం ద్వారా వాణిజ్యాన్ని సుగమంగా మార్చే ధ్యేయంతో అధీకృత స్థానాల పట్టికలో మరిన్ని ఇన్‌ల్యాండ్ కంటెయినర్ డిపోలు, ప్రత్యేక ఆర్థిక మండలాలతో పాటు ఓ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా జతపరచాలని మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది.

పైన ప్రస్తావించిన స్థానాలను, ఇప్పటికే పనిచేస్తున్న అధీకృత దిగుమతి మార్గాల వ్యవస్థకు జోడిస్తారు. నెట్‌వర్కులో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్, ధన్‌బాద్, తిహీలోని ఐసీడీలే కాకుండా మందుల దిగుమతికి ఇప్పటికే గుర్తించిన విమానాశ్రయాలు భాగంగా ఉన్నాయి.ప్రతిపాదించిన విస్తరణతో దిగుమతి సంస్థలకు సరకును వాటి తయారీ కేంద్రాలకు సమీపంలో దింపుకోవడం వీలుపడుతుందని భావిస్తున్నారు. ఫలితంగా అంతర్దేశీయ రవాణాలో దూరం తగ్గిపోవడం, రవాణాకు చేయవలసి వస్తున్న ఖర్చు కొంతవరకు ఆదా కావడమే కాకుండా, దిగుమతి సరకు రాకపోకలలో జాప్యం తగ్గేందుకు కూడా అవకాశం ఉంటుంది. ఈ ప్రతిపాదన ఆచరణలోకి వస్తే, దిగుమతిదారులకు కార్యక లాపాల నిర్వహణలో సౌలభ్యం మెరుగుపడుతుందని, దేశంలో వివిధ ప్రాంతాలకు ఔషధాలు, వైద్య పరికరాలు, సౌందర్య వర్ధక సామగ్రిని మరింత త్వరగా చేరవేయవచ్చని ఆశిస్తున్నారు.

ఆరోగ్య సంరక్షణ ఉత్పాదనల దిగుమతికి తోడ్పడుతున్న మౌలిక సదుపాయాలను పటిష్టప రచడానికి, వ్యాపార నిర్వహణలో సౌలభ్యాన్ని పెంపొందింప చేయడానికి, సరఫరాల వ్యవస్థను మరింత సమర్థమైందిగా మలచడానికి ఈ ప్రతిపాదిత నవరణ ద్వారా తోడ్పాటునందించాలని మంత్రిత్వ శాఖ కోరుకుంటున్నది. ఇదే నెరవేరితే, అత్యవసర ఆరోగ్య సంరక్షణ ఉత్పాదనలను సకాలం లో అందుబాటులోకి తీసుకు రావచ్చు.

ఎన్‌హెచ్‌ఎం సమ్మెతో చిన్నారులకు టీకాల కష్టాలు!

24 రోజులుగా నిలిచిన వ్యాక్సినేషన్.. గర్భిణులకు వైద్య సేవల్లోనూ అంతరాయం



ఆదిలాబాద్, నవంబర్ 5: జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగుల సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలకు ఆటంకం ఏర్పడుతోంది. డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు దాదాపు 24 రోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో చిన్నారులకు టీకాలు అందడం లేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కుబీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తొమ్మిది సబ్ సెంటర్లు ఉన్నాయి. సాధారణంగా ప్రతి బుధవారం ఆయా కేంద్రాల్లో చిన్నారులకు పోలియో, రోటా వైరస్, పెంటావాలెంట్, ఐపీవీ, పీసీవీ తదితర టీకాలు వేస్తారు. గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందిస్తారు. ఏఎన్ఎంలు సమ్మెలో ఉండటంతో ఈ సేవలకు అంతరాయం కలుగుతోంది. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మందుల పంపిణీ కూడా సక్రమంగా జరగడం లేదని స్థానికులు చెబుతున్నారు.

ప్రభుత్వాలు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం వివిధ దశల్లో టీకాలు అందిస్తున్నాయి. నిర్ణీత సమయానికి టీకాలు వేయించుకోలేకపోతుండటంతో పిల్లల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గర్భిణులకు వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు, ఇతర ఔషధాల పంపిణీ కూడా మందగించిందని పేర్కొంటున్నారు.

టీకాల కోసం ఎదురుచూపులు

కుబీర్ మండలం పల్సి తండాకు చెందిన జ్యోతి రెండు నెలల క్రితం ప్రసవించారు. ఆసుపత్రిలోనే తన బిడ్డకు తొలి టీకా వేయించారు. ఆ తర్వాత వేయించాల్సిన ఓపీవీ, ఐపీవీ తదితర టీకాలు ఇప్పటివరకు అందలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమ్మె కారణంగా టీకాల కార్యక్రమం నిలిచిపోవడంతో తమ పిల్లలకు సకాలంలో వ్యాక్సిన్లు అందడం లేదని పలువురు తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఆరోగ్య సేవలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

అబ్జార్ప్షన్ పూర్తయ్యాకే కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలి

టీచింగ్ ఉద్యోగులకు 7వ పీఆర్సీ, ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రభుత్వానికి టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. కృష్ణప్రసాద్ డిమాండ



ఆదిలాబాద్, నవంబర్ 5: టీచింగ్ ఉద్యోగుల అబ్జార్ప్షన్ ప్రక్రియను పూర్తిచేసిన తర్వాతే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. కృష్ణప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నేపథ్యంలో టీచింగ్ ఉద్యోగులు సమావేశమై తమ సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. తాము కొత్త నోటిఫికేషన్‌కు వ్యతిరేకం కాదని, అయితే ముందుగా అబ్జార్ప్షన్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఉద్యోగులకు 7వ పీఆర్సీ ప్రయోజనాలు కల్పించాలని, ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డా. విజయ్‌కుమార్, డా. సాయికృష్ణ, డా. వినోద్, సతీష్‌కుమార్, డా. రాములు, డా. సురేష్, డా. అజయ్, శ్రీకాంత్, ప్రభాకర్, హరికృష్ణ, జాకీర్ అహ్మద్, స్వప్నిల్ జంగాలే తదితరులు పాల్గొన్నారు.

ఏపీఈడీఏ సహకారంతో దుబాయ్‌కు 1.5 మెట్రిక్ టన్నుల అరుణాచల్ ప్రదేశ్ కివీ పండ్ల ఎగుమతి

న్యూఢిల్లీ, నవంబర్ 5:వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని భారత ప్రభుత్వ వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ (ఏపీఈడీఏ), అరుణాచల్ ప్రదేశ్‌లోని జీరో ప్రాంతం నుంచి 1.5 మెట్రిక్ టన్నుల కివీ పండ్లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని దుబాయ్‌కు ఎగుమతి చేసేందుకు సహకరించింది. ఈ సరుకు విజయవంతంగా దుబాయ్‌కు చేరుకుంది. అక్కడి అల్ ఖుసైస్‌లోని లూలూ హైపర్‌మార్కెట్‌లో ప్రదర్శనకు ఉంచారు. అంతర్జాతీయ మార్కెట్లలో ఈ పండ్లకు ఉన్న అవకాశాలను అంచనా వేసే దిశగా ఈ కార్యక్రమం ఒక ముందడుగుగా నిలిచింది.

ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎండీఓఎన్ఈఆర్) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా 'కివీ: అరుణాచల్ ప్రదేశ్ ప్రత్యేకత' అనే బ్రాండింగ్ కార్యక్రమం కింద రాష్ట్ర కివీ రంగాన్ని ప్రోత్సహించి, బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వ వాణిజ్య, వాణిజ్య కార్యకలాపాల శాఖ, ఉద్యానవన శాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో పండే కివీ పండ్లను అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేయడం, వినియోగదారుల స్పందనను అంచనా వేయడం, స్థానిక రైతులకు ఎగుమతి అవకాశాలను విస్తరించేందుకు మెరుగైన మార్కెట్ అనుసంధానాలను అభివృద్ధి చేయడం దీని ప్రధాన ఉద్దేశం.

అరుణాచల్ ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో నెలకొన్న వాతావరణ పరిస్థితులు, సహజ పర్యావరణం ప్రత్యేకమైన నాణ్యత, రుచితో కూడిన కివీ పండ్ల సాగుకు అనుకూలంగా ఉన్నాయి. రాష్ట్రంలో పండే కివీకి ప్రీమియం దేశీయ మార్కెట్లు, ఎగుమతుల ప్రోత్సాహం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీలో మంచి అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ప్రధానంగా హేవార్డ్, మాంటీ, అలిసన్, బ్రూనో రకాల కివీని సాగు చేస్తున్నారు. వీటిలో హేవార్డ్ రకానికి అంతర్జాతీయ మార్కెట్లలో మంచి డిమాండ్ ఉంది.

అల్ ఖుసైస్‌లోని లూలూ హైపర్‌మార్కెట్ విక్రయ విభాగానికి ఈ సరుకు చేరడంతో, ఈ కార్యక్రమం ప్రారంభోత్సవ దశను దాటి నేరుగా రిటైల్ స్థాయిలో మార్కెట్ అంచనా వేసే దశకు చేరుకుంది. వినియోగదారులకు పండ్లను రుచి చూపించి, వారి అభిప్రాయాలు సేకరించడం ద్వారా కివీ పండ్ల ఆవోదయోగ్యత, వాటికి ఉండే డిమాండ్ అవకాశాలను అంచనా వేయనున్నారు. వినియోగదారుల అభిరుచులు, నాణ్యతపై అంచనాలు, ప్యాకేజింగ్, ప్రదర్శనకు సంబంధించిన అవసరాలపై కూడా ఈ అంచనా ద్వారా అవగాహన లభించనుంది. ఈ వివరాలు భవిష్యత్తులో వాణిజ్య స్థాయిలో ఎగుమతులు చేపట్టేందుకు రైతులు, సహకార సంఘాలు, ఎగుమతిదారులకు ఉపయోగపడతాయి. అలాగే అనువైన మార్కెట్ అవకాశాలను గుర్తించేందుకు దోహదం చేస్తాయి.

ఈ కార్యక్రమం ద్వారా స్థానిక కివీ రైతులను విదేశీ మార్కెట్లతో అనుసంధానించడం, అదనపు విక్రయ మార్గాలను కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. భవిష్యత్తులో చేపట్టే ఎగుమతుల ద్వారా రైతులకు మరింత మెరుగైన ఆదాయం పొందే అవకాశాలు కల్పించనున్నారు. ఈ నమూనా ఎగుమతి ద్వారా మార్కెట్ స్పందనను అంచనా వేయడంతో పాటు, అంతర్జాతీయ మార్కెట్లలో అరుణాచల్ ప్రదేశ్ కివీ పండ్లకు మరింత గుర్తింపు, ఆదరణ కల్పించేందుకు అవసరమైన అంశాలను గుర్తించవచ్చని భావిస్తున్నారు.

మూసివేసిన, నిరుపయోగంగా వదిలేసిన గనులను ఉత్పాదక ఆస్తులుగా మారుస్తున్న సువికల్ప్-మైన్ రీపర్పసింగ్ టూల్

న్యూ ఢిల్లీ, నవంబర్ 5:మైనింగ్ రంగంలో గనులు మూసివేత అంతర్భాగం. అయితే గనుల తవ్వకాలకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తవడంతోనే మైనింగ్ జరుగుతున్న ప్రాంతానికి సంబంధించిన బాధ్యత ముగిసిపోదు. గనుల తవ్వకం తర్వాత ఆ భూమిని ఉత్పాదకంగా వినియోగించుకోవడం, పర్యావరణాన్ని పునరుద్ధరించడం, సుస్థిరమైన సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం గనుల పునర్వినియోగంపై నిర్మాణాత్మకమైన విధానం అవసరం. ఈ అవసరాన్ని గుర్తించిన బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ (సీసీవో) సువికల్ప్?మైన్ రీపర్పసింగ్ టూల్‌ను అభివృద్ధి చేసింది. బొగ్గు, లిగ్నైట్ గనుల మైనింగ్ ప్రణాళిక మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించిన ఈ డిజిటల్ వేదిక నిర్ణయాలను తీసుకోవడంలో తోడ్పడుతుంది.

మైనింగ్ పూర్తయిన భూములను వినియోగించుకొనే మార్గాలను గుర్తించడానికి శాస్త్రీయమైన, పారదర్శక విధానాన్ని ఏర్పాటు చేయడమే సువికల్ప్ లక్ష్యం. విభిన్న అంశాలను విడిగా అంచనా వేయడం, స్థానిక ప్రజల ప్రాధాన్యతలకు తగిన ప్రాధాన్యం కల్పించకపోవడం లాంటి సమస్యలకు ఇది సరైన పరిష్కారం చూపుతుంది.

జియో మైనింగ్ పరిస్థితులు, పర్యావరణ స్థితిగతులు, మౌలిక వసతుల లభ్యత, వనరుల కొరత, ఆర్థిక అంశాలు, స్థానిక సామాజిక-ఆర్థిక పరిస్థితుల సమాచారాన్ని ఒకే డిజిటల్ వ్యవస్థ పరిధిలోకి సువికల్ప్ తీసుకువస్తుంది. వినియోగదారులు నిర్దిష్ట గనికి సంబంధించిన వివరాలను నమోదు చేసి సమగ్ర సమాచార నివేదికను రూపొందించవచ్చు. కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.

ఏటూరు నాగారంలోని రెండు డిగ్రీ కళాశాలల్లో ఘనంగా యువ సంవాద్ కార్యక్రమం




ములుగు, నవంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న YUVA SAMVAD – VIKSIT BHARAT 2047 కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా యువమోర్చా ఆధ్వర్యంలో ఏటూరునాగారంలోని రెండు డిగ్రీ కళాశాలల్లో యువ సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా బీజేవైఎం అధ్యక్షులు శ్రీ మాదరి శ్రీకాంత్ గారు హాజరై విద్యార్థులు, యువతను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో యువత పాత్ర, దేశ అభివృద్ధిలో యువత బాధ్యత, నూతన ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలు, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్, దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై వివరంగా చర్చించారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో యువత ప్రాధాన్యతను వివరించారు.

ములుగు జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కొండబోయిన వెంకటేష్ గారు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గండం శ్రీధర్ గారు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్ గారు, జిల్లా బీజేవైఎం కార్యదర్శి మరియు మై భారత్ ఏటూరునాగారం మండల వాలంటీర్ లోటపేటల అజిత్ గారు, ములుగు జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి వర్రెం రఘుపతి రెడ్డి గారు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్కోజి ప్రశాంత్ గారు, ఏటూరునాగారం మండల అధ్యక్షులు వినుకొల్లా చక్రవర్తి గారు, బీజేపీ ఏటూరునాగారం మండల ఉపాధ్యక్షులు దుర్గం నిర్వహించడం జరిగింది.



సింగరేణి ఫుట్‌బాల్ పోటీల్లో రామగుండం జట్టు విజయం!

విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, పతకాలు అందజేసిన జీఎం లలిత్ కుమార్



కరీంనగర్, నవంబర్ 5: సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో రామగుండం జట్టు విజేతగా నిలిచింది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో రెండు రోజులపాటు జరిగిన ఈ పోటీలు బుధవారం ముగిశాయి.

సింగరేణిలోని 11 ఏరియాల జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో ఆర్జీ-1, ఆర్జీ-2 సంయుక్త జట్టు ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా.. మందమర్రి, బెల్లంపల్లి సంయుక్త జట్టు రన్నరప్‌గా నిలిచింది. ముగింపు కార్యక్రమానికి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులకు ప్రతినిధులుగా నిలిచి క్రీడాకారులు ప్రతిభ చాటారని కొనియాడారు. సంస్థలో విధుల పట్ల చూపే నిబద్ధతనే క్రీడల్లోనూ ప్రదర్శించాలని, ఇక్కడ ప్రతిభ కనబరిచిన వారు జాతీయ స్థాయిలో జరిగే కోల్ ఇండియా పోటీల్లో పాల్గొని సింగరేణి కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల జీఎంలు, అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ రిఫరీలు పాల్గొన్నారు.

దేశ యువత కలలు, ఆకాంక్షలకు పుణే కేంద్రంగా ఉంది. మెట్రో అనుసంధానం మరింత బలోపేతం కావడం నగర అభివృద్ధికి కొత్త ఊపునిస్తుంది: ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 5:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుమారు రూ.21,800 కోట్ల విలువైన పుణే మెట్రో ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు, మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. పుణే ప్రజలకు, మహారాష్ట్ర వాసులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. రోజువారీ జీవితంలో కొత్త ప్రజా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినప్పుడు పండుగ ఆనందం మరింత రెట్టింపవుతుందని అన్నారు. పదేళ్ల క్రితం పుణే మెట్రో తొలి దశకు తాను శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. హింజేవాడి నుంచి శివాజీనగర్ వరకు మెట్రో మార్గాన్ని ప్రారంభించడం ద్వారా ప్రధాన ఐటీ కేంద్రానికి మెరుగైన రవాణా అనుసంధానం లభిస్తుందని, నేడు ప్రారంభించిన కొత్త మార్గం నగరంలోని పాత, కొత్త ప్రాంతాలను మరింతగా అనుసంధానిస్తుందని పేర్కొన్నారు.

పుణేను దేశానికి, సమాజానికి నిరంతరం దిశానిర్దేశం చేసిన ఆలోచనల చారిత్రక కేంద్రంగా అభివర్ణించిన ప్రధానమంత్రి.. ప్రస్తుతం ఈ నగరం యువత ఆకాంక్షలకు కేంద్రంగా ఎదుగుతోందని అన్నారు. ఐటీ, ఆటోమొబైల్, ఔషధాలు, అంకుర సంస్థలు, ఆవిష్కరణలు, తయారీ రంగాల్లో వికసిత్ భారత్ దిశగా సరికొత్త శక్తిని చాటుతోందని పేర్కొన్నారు. "ఇలాంటి పరిస్థితుల్లో మెట్రో అనుసంధానం మరింత బలోపేతం కావడం పుణే నగర అభివృద్ధికి కొత్త ఊపునిస్తుంది" అని ప్రధాని శ్రీ మోదీ అన్నారు.

పుణే మెట్రో విస్తరణ వికసిత్ భారత్ కోసం ఆధునిక నగరాలను ఎలా తీర్చిదిద్దుతున్నామో తెలియజేస్తోందని ప్రధానమంత్రి వివరించారు. గతంలో పరిశ్రమలు, ఆహార సంస్కృతి, స్థానిక ఉత్పత్తులు వంటి అంశాల ఆధారంగా నగరాల ప్రత్యేకతను గుర్తించేవారని, ప్రస్తుతం వాటి పోటీతత్వం, జీవన సౌలభ్యం ఆధారంగా కూడా అంచనా వేస్తున్నారని అన్నారు. ప్రయాణ సమయాన్ని ఆదా చేయడంతో పాటు, ప్రజలకు మరింత సౌకర్యాన్ని అందించే మెట్రో రైలు వ్యవస్థలు ఈ రెండు అంశాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. నగరంలో ప్రయాణ సమయం ఆదా కావడం పట్టణ ఉత్పాదకతను పెంచుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. "ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందినప్పుడు పేదలు, మధ్యతరగతి ప్రజలు కూడా దాని ప్రయోజనాలు పొందుతారు" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

ప్రజానుకూల, చురుకైన పాలనకు ఈ కార్యక్రమం ఒక ప్రధాన ఉదాహరణగా నిలుస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో దేశంలోని మెట్రో రైలు వ్యవస్థ 26 నగరాల్లో దాదాపు 1,200 కిలోమీటర్లకు విస్తరించిందని తెలిపారు. రోజూ కోటి మందికి పైగా ప్రయాణికులకు సేవలందిస్తోందని చెప్పారు. "ప్రస్తుతం భారత మెట్రో నెట్‌వర్క్ ప్రపంచంలోని మూడు అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది" అని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పేర్కొన్నారు

2014లో మహారాష్ట్రలో కేవలం 10 నుంచి 11 కిలోమీటర్ల మేర మాత్రమే మెట్రో మార్గాలు అందుబాటులో ఉండేవని, అప్పటి నుంచి దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న మార్పులకు మహారాష్ట్ర కూడా ప్రతిబింబంగా నిలిచిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 175 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాలు సేవలందిస్తున్నాయని, మరో 680 కిలోమీటర్లకు పైగా మార్గాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందుకోసం రూ.2.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించారు. "ఈ నిధులు కార్మికుల చేతుల్లోకి వెళ్తున్నాయి. ఇంజినీర్లకు ఉపాధి కల్పిస్తున్నాయి. దుకాణాలు, కర్మాగారాల్లోనూ ఉద్యోగావకాశాలను సృష్టిస్తున్నాయి" అని శ్రీ మోదీ అన్నారు.

కొత్తగా ప్రారంభించిన మెట్రో మార్గంలోని మరో ప్రత్యేకతను ప్రస్తావిస్తూ.. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ఉమ్మడి భాగస్వామ్యంతో పబ్లిక్-ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో ఈ మార్గాన్ని నిర్మించినట్లు ప్రధానమంత్రి తెలిపారు. "ఈ అభివృద్ధి నమూనా విజయవంతమైతే దేశ ప్రగతికి మరింత ఊతం లభిస్తుంది" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

మనమంతా సాధించగలం' అనే దేశవ్యాప్త స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణానికి భారతదేశంలోని ప్రతి పౌరుడు, యువత కృషి చేస్తున్నారని ప్రధానమంత్రి అన్నారు. గత 12 ఏళ్లలో గ్రామీణ రహదారులు, జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, కొత్త రైల్వే మార్గాలు, విద్యుదీకరించిన రైల్వే లైన్లు, పొడవైన సొరంగ మార్గాలు, ఎత్తైన వంతెనల నిర్మాణంపై దేశం దృష్టి సారించిందని గుర్తుచేశారు. "రాబోయే సంవత్సరాల్లో వీటితో పాటు, మన నగరాలను ప్రపంచంలోని అత్యుత్తమ నగరాలుగా తీర్చిదిద్దేందుకు కూడా దేశం తన శక్తిసామర్థ్యాలను వినియోగించనుంది" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

నగరాలు కేవలం నివాస ప్రాంతాలు మాత్రమే కాకుండా, ఆర్థిక కార్యకలాపాలకు ప్రధాన చోదక శక్తులని ప్రధానమంత్రి పేర్కొన్నారు. వందలాది చిన్న పట్టణాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పట్టణ సవాళ్ల నిధి (అర్బన్ ఛాలెంజ్ ఫండ్)కి ఆమోదం తెలిపిన విషయాన్ని ప్రస్తావించారు. పట్టణాభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను సమీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.లక్ష కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించనుందని వివరించారు. ఈ ప్రయత్నంలో స్థానిక సంస్థలు, ప్రైవేటు రంగ భాగస్వాములు మిషన్ తరహాలో కలిసిరావాలని పిలుపునిచ్చారు. "ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర తన పాత్రను మరింత విస్తరిస్తుందని నాకు నమ్మకం ఉంది" అని ప్రధాని శ్రీ మోదీ అన్నారు. భారత్ గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీస్తున్న రెండు ప్రధాన విజయాలను ప్రధానమంత్రి ప్రస్తావించారు. స్పష్టమైన అంతర్జాతీయ పరిస్థితుల మధ్య కూడా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ తన స్థానాన్ని నిలబెట్టుకుందని పేర్కొన్నారు. తాజా ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, కేవలం 10 నుంచి 12 ఏళ్లలోనే దేశంలో 50 కోట్ల మంది ప్రజలను తీవ్ర పేదరికం నుంచి బయటపడేసిందని తెలిపారు. తరతరాలుగా కేవలం నినాదాలకే పరిమితమైన పేదరిక నిర్మూలన లక్ష్యాన్ని భారత్ ఇప్పుడు ఆచరణలో సాధిస్తోందని అన్నారు. "గతంలో పేదరికంపై పోరాటం కేవలం నినాదాలకే పరిమితమైంది. నేడు భారత్ క్షేత్రస్థాయిలో పేదరికాన్ని ఓడిస్తోంది" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు.ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలవడం, పేదరికాన్ని అత్యంత వేగంగా తగ్గిస్తున్న దేశంగా గుర్తింపు పొందడం అనే రెండు విజయాలు పరస్పరం అనుసంధానమై ఉన్నాయని ప్రధానమంత్రి వివరించారు. ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడం, బడ్జెట్ కేటాయింపులు పెరగడం వల్ల ప్రజా పెట్టుబడులకు మరిన్ని నిధులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. గతంలో కుంభకోణాలు, నిధుల దుర్వినియోగం కారణంగా ప్రజలకు చేరకుండా పోయిన సొమ్ము ఇప్పుడు నేరుగా లబ్ధిదారులకు చేరుతోందని పేర్కొన్నారు. రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, మెట్రో రైళ్లు, విద్యుత్, నీరు, గ్యాస్ పైప్‌లైన్ల వంటి మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం పెట్టే పెట్టుబడులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాయని తెలిపారు. '

బయోఫార్మా అంకురసంస్థలను ప్రోత్సహించడానికి నియంత్రణ సంస్కరణలు, ఉమ్మడి మౌలిక వసతులకు పిలుపునిచ్చిన సమావేశం

న్యూ ఢిల్లీ, నవంబర్ 5:న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో "ఇండియాస్ బయో ఎకానమీ ఆపర్చ్యూనిటీ: రోల్ ఆఫ్ స్టార్టప్స్ ఇన్ డ్రైవింగ్ ఇన్నోవేషన్ అండ్ గ్రోత్" అంశంపై జరిగిన ఉన్నత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని నీతి ఆయోగ్, నీతి ఫ్రాంటియర్ టెక్ హబ్ సహకారంతో పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య పోత్సాహక విభాగం (డీపీఐఐటీ) నిర్వహించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో విధాన రూపకర్తలు, పారిశ్రామికవేత్తలు, బయోఫార్మా అంకుర సంస్థల ప్రతినిధులు భారతదేశ బయోఎకానమీ వృద్ధిని వేగవంతం చేసే చర్యలపై చర్చించారు. బయోఎకానమీ రంగంలో అగ్రగామిగా భారత్‌ను నిలబెట్టేలా దేశీయ శాస్త్రీయ సామర్థ్యాలను, ఔత్సాహిక పారిశ్రామిక ప్రతిభను ఉపయోగించుకోవాలని తన ప్రసంగంలో శ్రీ పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. వేగవంతమైన అనుమతులు, అందుబాటులో ఆర్థిక వనరులు, ఉమ్మడి మౌలిక వసతులు, బలమైన పరిశ్రమ-విద్యాసంస్థ-ప్రభుత్వ సహకారానికి ఉన్న ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో సూచించిన సిఫారసులపై నిర్దేశిత కాల పరిమితిలో తగిన చర్యలు చేపట్టాలన్నారు.

వ్యవస్థీకృత నియంత్రణలు, వేగవంతమైన ఆమోదాలు, ప్రతిపాదిత రెగ్యులేటరీ శాండ్ బాక్స్, సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు, అంతర్జాతీయ నియంత్రణలతో సమన్వయం, సరళీకృత పేటెంట్ దరఖాస్తు ప్రక్రియల ద్వారా బయోఫార్మా అకుంరసంస్థల వ్యవస్థను బలోపేతం చేయడంపై చర్చలో దృష్టి సారించారు.

వ్యయాన్ని తగ్గించడానికి, అంకుర సంస్థలు తమ ఆవిష్కరణలను అభివృద్ధి చేయడానికి కేంద్ర బడ్జెట్ 2026?27లో ప్రకటించిన బయోఫార్మా శక్తి ప్రాధాన్యం గురించి, ప్రయోగశాలలు, టెస్టింగ్ కేంద్రాలు, క్లినికల్ ట్రయల్ వసతులతో పాటు ఉమ్మడి మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం గురించి ఈ సమావేశంలో చర్చించారు.

అంతర్జాతీయంగా పోటీనిచ్చే బయోఎకానమీని నిర్మించడంలో అంకుర సంస్థలు, పరిశ్రమ, విద్యాసంస్థలు, ప్రభుత్వం మధ్య సహకారానికి ఉన్న ప్రాధాన్యం గురించి నీతి ఆయోగ్ విశిష్ట నిపుణులు డేబ్జానీ ఘోష్ వివరించారు. పరిశోధన సామర్థ్యాలను బలోపేతం చేయాల్సిన, శాస్త్రీయ ఆవిష్కరణలను వాణిజ్యపరంగా లాభదాయకమైన ఉత్పత్తులుగా మార్చాల్సిన నీతి ఆయోగ్ సభ్యులు ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్ వివరించారు.

దేశీయంగా లైఫ్ సెన్సెస్ మ్యానుఫాక్చరింగ్‌ను బలోపేతం చేయడం, ప్రయోగశాల పరికరాలకు, రసాయనాలకు కస్టమ్స్ అనుమతులను వేగవంతం చేయడం, ప్రభుత్వ పథకాలు, నియంత్రణల మద్దతును సులభంగా పొందడానికి వీలు కల్పించడం తదితర చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. సమగ్ర విధానపరమైన చర్యలను సులభతరం చేయడానికి, రంగాల వారీగా ఎదురయ్యే సవాళ్లను వేగంగా పరిష్కరించడానికి మంత్రిత్వ శాఖల మధ్య మరింత బలమైన సమన్వయం అవసరమని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నవారు స్పష్టం చేశారు.

దేశ క్రీడా రంగంపై అవగాహన పెంపొందించేందుకు మై భారత్ వేదికలో 'ఖేలో భారత్

న్యూఢిల్లీ, నవంబర్ 5:కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని క్రీడల విభాగం 2026 నవంబర్ 4న మై భారత్ వేదికలో 'ఖేలో భారత్: తయారీ నుంచి పతకాల సాధన వరకు' క్విజ్‌ను ప్రారంభించింది. దేశ క్రీడా వ్యవస్థను బలోపేతం చేయడం, దేశీయ క్రీడా వస్తువుల తయారీని ప్రోత్సహించడం, 2026 ఆసియా క్రీడలు, ఆసియా పారా క్రీడల్లో భారత్ పాల్గొనడం, సాధించిన విజయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ క్విజ్ లక్ష్యం. ఈ క్విజ్ 2026 నవంబర్ 20 వరకు అందుబాటులో ఉంటుంది. తయారీ, ఆవిష్కరణల నుంచి అంతర్జాతీయ క్రీడా రంగంలో అత్యుత్తమ ప్రదర్శన వరకు విస్తరిస్తున్న భారత క్రీడా వ్యవస్థ గురించి పౌరులు, విద్యార్థులు, యువత, వృత్తి నిపుణులు, క్రీడాభిమానులకు అవగాహన కల్పించేలా దీనిని రూపొందించారు.

రూ.1,856.67 కోట్ల కేటాయింపుతో రూపొందించిన 'ఖేలో ఇండియా క్రీడా వస్తువుల తయారీ పథకం'పై కూడా ఈ క్విజ్‌లో ప్రశ్నలు ఉంటాయి. దేశీయ క్రీడా వస్తువుల తయారీ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ పథకం లక్ష్యం. ఇందులో ప్రోత్సాహకాలు, జోక్యాలు అనే రెండు విభాగాలు ఉన్నాయి. పెట్టుబడులకు మద్దతు, తయారీ జోన్లు, ఇప్పటికే ఉన్న తయారీ క్లస్టర్లు, ఉత్పత్తి ప్రోత్సాహకాలు, ధ్రువీకరణ, పరీక్షలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, అంకుర సంస్థలు, బ్రాండింగ్, ప్రచారం వంటి అంశాలు వీటి పరిధిలోకి వస్తాయి. దేశీయ తయారీని ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను కల్పించడం, ఎగుమతులను పెంచడం, భారత క్రీడా వస్తువుల తయారీదారుల అంతర్జాతీయ పోటీతత్వాన్ని బలోపేతం చేయడం ఈ చర్యల ప్రధాన ఉద్దేశం.

జపాన్‌లోని ఐచి-నగోయాలో జరిగిన 20వ ఆసియా క్రీడలు?2026, 5వ ఆసియా పారా క్రీడలు?2026లో భారత్ పాల్గొన్న తీరును కూడా ఈ క్విజ్ వివరిస్తుంది. ఆసియా క్రీడల్లో భారత్ 36 క్రీడాంశాలు, 255 ఈవెంట్లలో 501 మంది అథ్లెట్లతో బరిలోకి దిగింది. వీరిలో 65 మంది ఖేలో ఇండియా అథ్లెట్లు, 203 మంది టాప్స్ (టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్) మద్దతు పొందిన అథ్లెట్లు, 310 మంది తొలిసారిగా పాల్గొన్నవారు ఉన్నారు. ఆసియా పారా క్రీడల్లో భారత్ 11 క్రీడాంశాలు, 177 ఈవెంట్లలో 168 మంది అథ్లెట్లతో పాల్గొంది. వీరిలో 33 మంది ఖేలో ఇండియా అథ్లెట్లు, 47 మంది టాప్స్ అథ్లెట్లు, జాతీయ అత్యుత్తమ శిక్షణ కేంద్రాలకు చెందిన ఆరుగురు అథ్లెట్లు, 61 మంది తొలిసారిగా పాల్గొన్నవారు ఉన్నారు. ఆసియా క్రీడల్లో 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవారు, ఆసియా పారా క్రీడల్లో 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవారు భారత బృందాలకు ప్రాతినిధ్యం వహించారు.

ఈ అంశాల ద్వారా పటిష్టమైన దేశీయ క్రీడా వస్తువుల తయారీ వ్యవస్థ అభివృద్ధిని, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో భారత్ పెరుగుతున్న ప్రాతినిధ్యంతో అనుసంధానించడమే ఈ క్విజ్ లక్ష్యం. క్రీడల్లో క్షేత్రస్థాయి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారిని తీర్చిదిద్దడం, క్రీడా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, క్రీడాకారులు ఉన్నత స్థాయి విజయాలు సాధించే దిశగా ముందుకు సాగేందుకు మార్గాలను కల్పించడంలో ఖేలో ఇండియా పోషిస్తున్న పాత్రను కూడా ఈ క్విజ్ తెలియజేస్తుంది.

వయసుతో సంబంధం లేకుండా భారత పౌరులందరూ ఈ క్విజ్‌లో పాల్గొనవచ్చు. లింగం, విద్యార్హత లేదా రాష్ట్రం ఆధారంగా ఎలాంటి ప్రత్యేక అర్హత పరిమితులు లేవు. 20 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు పాల్గొనేవారికి 15 నిమిషాల సమయం ఉంటుంది. క్విజ్‌లో పాల్గొనే ముందు మై భారత్ వేదికలో అందుబాటులో ఉన్న సూచన సమాచారాన్ని పరిశీలించాలని నిర్వాహకులు సూచిస్తున్నారు.

పులాజీ బాబా ఆధ్యాత్మిక సేవలు ఆదర్శనీయం

దివ్య సమాధి మందిర నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎంపీ గోడం నగేష్

ఆదిలాబాద్, నవంబర్ 5: శ్రీశ్రీశ్రీ సద్గురు పరమహంస పులాజీ బాబా ఆధ్యాత్మిక ధ్యాన, ప్రవచన సేవల ద్వారా ఎన్నో కుటుంబాల్లో ఆధ్యాత్మిక మార్పులు వచ్చాయని, వారు సన్మార్గంలో నడుస్తున్నారని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పట్నాపూర్ సిద్ధేశ్వర సంస్థాన్‌లో గురువారం శ్రీశ్రీశ్రీ సద్గురు పులాజీ బాబా దివ్య సమాధి మందిర నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. బాబా సతీమణి ఇంగ్లే దుర్పత బాయి, బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్, వక్తలు, భక్తులతో కలిసి ఎంపీ గోడం నగేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లఅనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థాన్ అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్ దాదా, కమిటీ సభ్యులు ఎంపీ నగేష్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక మార్పులు తీసుకురావడానికి పులాజీ బాబా చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. తెలంగాణ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజల్లోనూ బాబా తన ఆధ్యాత్మిక సేవల ద్వారా చైతన్యం తీసుకొచ్చారని పేర్కొన్నారు.బాబా దివ్య సమాధి మందిర నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చేసిన సేవలు భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. పట్నాపూర్ సిద్ధేశ్వర సంస్థాన్ తెలంగాణలో మరో షిరిడీ సాయిబాబా మందిరంగా ప్రసిద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కూడా పులాజీ బాబా అందించిన ఆధ్యాత్మిక, ధ్యాన సేవలను కొనియాడారు.

సోమాలియా తీరానికి సమీపంలో సముద్రపు దొంగలు హైజాక్ చేసిన చేపలు పట్టే పడవ 'అజిని'ని రక్షించిన భారతీయ నౌకాదళం



న్యూ ఢిల్లీ, నవంబర్ 5:చేపలు పట్టేందుకు సముద్రంలోకి వెళ్లిన 'అజిని' నౌకను సముద్రపు దొంగల పిడికిట్లో నుంచి భారతీయ నౌకాదళం రక్షించింది. సత్వరం స్పందించి 48 గంటల కన్నా ఎక్కువ సమయం పాటు సమన్వయ పూర్వక దాడిని కొనసాగించి మరీ విజయాన్ని సాధించింది. నౌకలో ఉన్న 20 మంది సిబ్బందిని గాయాల పాలవకుండాను, ప్రాణహాని కలగకుండాను కాపాడారు.

అజినిని సోమాలియాకు ఈశాన్య దిక్కు కోస్తా తీరంలో సాయుధ సముద్ర దొంగల ముఠా కిందటి నెల మొదట్లో బలవంతంగా అధీనంలోకి తీసుకున్నారని తెలియవచ్చింది. ఈ అపహరణ ఉదంతం నౌకావాణిజ్య సంబంధిత సురక్షకు ఓ పెద్ద బెదరింపుగా పరిణమించింది.. ఆ ప్రాంతంలో నౌకావాణిజ్య కార్యకలాపాలకు వ్యతిరేకంగా మరిన్ని దాడులను మొదలు పెట్టడానికి ఈ నౌకను ఓ స్థావరంగా మార్చుకొనే ఆస్కారం ఉందని భావించారు.

ఈ తరుణంలో భారతీయ నౌకాదళం రంగంలోకి దిగి, ఓ యుద్ధనౌకను మోహరించింది. ఆ యుద్ధనౌకకు, సముద్ర నిఘాలో పాలుపంచుకొనే ఓ విమానం తరపు నుంచి కూడా సహకారాన్ని అందించారు. ఈ రెండూ సన్నిహిత సమన్వయాన్ని ఏర్పరుచుకొని నౌక స్థితిని, దాని కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. నౌక కదలికల్ని పసిగడుతూ, అది పలాయనం చిత్తగించకుండా దశల వారీ దీటైన స్పందనాత్మక చర్యలను కూడా చేపట్టారు.

భారతీయ వైమానిక దళం (ఐఏఎఫ్)కు చెందిన సి-17 విమానంతో కచ్చితమైన ఎయిర్‌డ్రాప్‌లను చేపట్టి, మెరైన్ కమాండోల బృందం సేవలను కూడా తీసుకున్నారు.

శీఘ్రమైన, సమన్వయపూర్వకమైన పోరాట తంత్రాన్ని అమలుపరిచి, భారతీయ నౌకాదళం నౌకపై పట్టును బిగించింది. సముద్రపు దొంగల ముప్పును తిప్పికొట్టి, నౌకలో ఉన్న 20 మందిని సురక్షితంగా కాపాడారు.

ఈ విజయవంతమైన దాడి భారతీయ నౌకాదళం ఉన్నత నిర్వహణ సన్నద్ధతను, వివిధ దళాల మధ్య సవ్యమైన సమన్వయాన్ని చాటుతూ, సంక్లిష్ట నౌకా వాణిజ్య సంబంధిత భద్రత కార్యకలాపాలలో ఆశించిన ఫలితాన్ని రాబట్టగలిగిన సత్తాకు ఒక నిదర్శనంగా నిలిచింది. ఇది హిందూ మహాసముద్ర ప్రాంతంలో తొలుత స్పందించే, పలు పక్షాలు మొగ్గు చూపే భద్రతాపరమైన భాగస్వామ్య దేశంగా భారత్ చాటుకొంటున్న అచంచల నిబద్ధతను కూడా మరో సారి స్పష్టం చేసింది.

నావికులకు అభయం ఇవ్వడంలో, కీలక నౌకావాణిజ్య మార్గాలను రక్షించడంలో, హిందూ మహాసముద్ర ప్రాంతంలో సురక్షిత, సుస్థిర నౌకావాణిజ్య సంబంధిత వాతావరణాన్ని ఏర్పరచడంలో భారతీయ నౌకాదళం తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించడానికి కట్టుబడి ఉంది.

రూ . 1152.96 కోట్లతో రామగుండం అభివృద్ధి

నగర మేయర్ మహంకాళి స్వామి

కరీంనగర్, నవంబర్ 5: రామగుండం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. 2024 నుంచి 2026 వరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలో రూ.1,152.96 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల పునరుద్ధరణకు రూ.12 కోట్లు, రామగుండంలోని హైస్కూల్ అభివృద్ధికి రూ.6 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఎనిమిది కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. సింగరేణి కాలనీలకు తాగునీటి సరఫరా కోసం సంస్థ రూ.50 కోట్లతో చేపట్టిన గ్రావిటీ ఫిల్టర్ పనులు తుది దశకు చేరుకున్నాయని వివరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడబోమని, జవాబుదారీతనంతో పనిచేస్తామని స్పష్టం చేశారు.గోదావరిఖనిలో పైలాన్ తొలగింపు అంశంపై రాజకీయాలు చేయడం సరికాదని మేయర్ అన్నారు. రహదారి మధ్యలో ఉన్న పైలాన్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలోనే దానిని తొలగించినట్లు వివరించారు. ఈ అంశంపై మాజీ ఎమ్మెల్యే చందర్ చేస్తున్న విమర్శలను ఖండించారు.



'వికసిత భారత్ యువజన గోష్ఠి: మీ ఓటు గురించి తెలుసుకోండి' ప్రచారం కింద 'మై భారత్' ద్వారా ఒకే రోజు 100 కార్యక్రమాలు

న్యూఢిల్లీ, నవంబర్ 5:ఎన్నికల వ్యవస్థపై యువతరంలో అవగాహన పెంపు లక్ష్యంగా కేంద్ర క్రీడా-యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ 'మై భారత్' ద్వారా "వికసిత భారత్ యువజన గోష్ఠి: మీ ఓటు గురించి తెలుసుకోండి" పేరిట చేపట్టిన ప్రచారంలో భాగంగా ఇవాళ ఒకే రోజున 100 కార్యక్రమాలను నిర్వహించింది. ప్రజాసామ్యంలో విజ్ఞాన సహిత, బాధ్యతాయుత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ ప్రచారోద్యమ ధ్యేయం. ఈ మేరకు 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో నిర్వహించిన గోష్ఠులలో 16,600 మందికి పైగా యువత సహా 100 మంది యువజన ప్రముఖులు పాల్గొన్నారు. వీటిలో భాగంగా ప్రజా ప్రతినిధులతో మాటామంతీ, ఓటు హక్కు, పౌర బాధ్యత, ప్రజాస్వామ్య బలోపేతంలో యువతరం పాత్రపై లోతుగా చర్చించారు.

ఉత్తరాదిన ఢిల్లీ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్; దక్షిణాదిన తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి; ఈశాన్య ప్రాంతంలోని అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మిజోరం; తూర్పున బీహార్, జార్ఖండ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్; మధ్య భారతంలోని ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. పశ్చిమ భారత ప్రాంతంలోని గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో 26.10.2026 నుంచి 05.11.2026 దాకా కొనసాగే ఈ ప్రచారోద్యమంలో నేటి కార్యక్రమాలతో కలిపి 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మొత్తం 411 యువజన గోష్ఠులు పూర్తయ్యాయి. వీటిలో 77,500 మంది యువతీయువకులు సహా 411 మంది యువజన ప్రముఖులు పాలుపంచుకున్నారు.

ఢిల్లీలోని మెట్రోశాలీ ప్రాంతంలో నిర్వహించిన గోష్ఠిలో కేంద్ర మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్ విద్యార్థులతో ముచ్చటిస్తూ, ఎన్నికల ప్రక్రియలపై వారికి సందేహ నివృత్తి చేశారు. హర్యానాలో భివానీ ఎంపీ శ్రీ చౌదరి ధరంబీర్ సింగ్ యువతరంతో మాటామంతీలో ఓటింగ్-ఎన్నికల అవగాహనపై తన ఆలోచనలను పంచుకున్నారు. పంజాబ్‌లోని లూధియానాలోగల 'సీటీ విశ్వవిద్యాలయం' సహకారంతో తరన్‌తరన్ పట్టణంలోని గురు అర్జున్ దేవ్ కళాశాలలో 'మై భారత్' సంస్థ వివిధ కార్యక్రమాలను నిర్వహించింది.

అస్సాంలోని ధేమాజి, తేజ్‌పూర్ (సోనిత్‌పూర్)లలో నిర్వహించిన కార్యక్రమాల్లోఎంపీలు శ్రీ ప్రదాన్ బారువా, శ్రీ రంజిత్ దత్తా యువ భాగస్వాములతో సంభాషించారు. ఓటర్లకు అవగాహన, ప్రజాస్వామ్యంలో వారి భాగస్వామ్యంపై సందేహాలు తీర్చుకోవడానికి వివరణలు కోరడానికి, మార్గనిర్దేశం పొందడానికి ఈ చర్చలు ఒక అవకాశం కల్పించాయి. ఛత్తీస్‌గఢ్‌లో మై భారత్ సంస్థ గోష్ఠి కార్యక్రమాలను నిర్వహించగా, ధమ్తరిలో ఎంపీ శ్రీమతి రూపకుమారి చౌదరి విద్యార్థుల సందేహాలకు సమాధానాలిచ్చారు. అలాగే 'మీ ఓటు-మీ గళం' ఇతివృత్తంగా ఇచ్చిన ప్రదర్శన ద్వారా ఓటు హక్కు-పౌర బాధ్యతల గురించి యువజన ప్రముఖుడు శ్రీ గులాబ్ సింగ్ వర్మ వివరించారు. కవర్ధాలో ఎంపీ యువతతో సంభాషించగా, యువజన ప్రముఖులు శ్రీమతి అదితి మిశ్రా విజ్ఞానయుత పౌరసత్వం గురించి వివరించారు. పౌరులుగా తమ బాధ్యతలను నిర్వర్తిస్తామని ఈ సందర్భంగా యువతీయువకులు ప్రతిజ్ఞ చేశారు.బీహార్‌లోని భాగల్పూర్‌లో ఓటరు నమోదు, ఎన్నికల విధానాలు, స్వతంత్ర, నైతిక ఓటింగ్ ప్రాధాన్యంపై దృష్టి సారించారు. తొలిసారి ఓటర్లు ప్రజాస్వామ్య ప్రక్రియలో బాధ్యతాయుతంగా పాల్గొనాలని, ఎలాంటి ప్రలోభాలు-ప్రభావాలకు లోనుకాకుండా తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమాల్లో వక్తలు యువతకు దిశానిర్దేశం చేశారు.

మధ్యప్రదేశ్‌లో అనూప్‌పూర్, దమోహ్, ఝబువా, ఖర్‌గోన్, మాండ్లాలోనూ మై భారత్ సంస్థ కార్యక్రమాలు నిర్వహించింది. వీటిలో భాగంగా పరిచయాలు, 'మీ ఓటు గురించి తెలుసుకోండి' ప్రదర్శనలు, యువ భాగస్వాములతో చర్చలు, సామూహిక ప్రజాస్వామ్య ప్రతిజ్ఞ తదితరాలను నిర్వహించారు. మాండ్లాలో యువతరం దృక్పథం, ప్రజా ప్రతినిధులతో చర్చలు, క్రీడలపై అనుభవాల కలబోత, ప్రజాస్వామ్య విలువలు-దేశ ప్రగతి ప్రాధాన్యం తదితరాలపై చర్చలు కేంద్రీకృతమయ్యాయి.ఈ దేశవ్యాప్త కార్యక్రమాల ద్వారా ప్రజాస్వామ్యంలో పాలుపంచుకోవడంపై చర్చ కళాశాలలు, విద్యాసంస్థల స్థాయికి చేరింది. దీంతో యువతరానికి ప్రజా ప్రతినిధులతో ప్రత్యక్షంగా సంభాషించే అవకాశం లభించింది. విజ్ఞానవంతులైన పౌరులుగా తమ పాత్రను వారు తరచి చూసుకోగల వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతోంది.

రైతులకు మద్దతు ధర అందించేందుకే కొనుగోలు కేంద్రాలు

సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్
ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు



కరీంనగర్, నవంబర్ 5: ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు తమ ధాన్యానికి మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లి, దుబ్బపల్లి, ఐతరాజుపల్లి గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ వార్తలు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కష్టపడి పండించిన పంటకు ఇతర చోట్ల అధిక ధర లభిస్తే అక్కడ కూడా విక్రయించుకోవచ్చని, ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా, రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. వడ్ల కొనుగోలుతోపాటు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించి రైతులకు అండగా నిలుస్తోందని వివరించారు. రానున్న వేసవిలో భూగర్భ జలాలు అడుగంటిపోయి వరి పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, రైతులు వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

రైల్వే మంత్రిత్వశాఖకు పీఎం సూర్యఘర్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేసిన ఉపరాష్ట్రపతి

న్యూ ఢిల్లీ, నవంబర్ 5:న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో- 2026 కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక పీఎం సూర్యఘర్ ఎక్సలెన్స్ పురస్కారాన్ని రైల్వే మంత్రిత్వశాఖకు భారత ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్ ప్రదానం చేశారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా "కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాల్లో అత్యధిక భవనాలకు సౌర విద్యుదీకరణ" విభాగంలో ఈ మంత్రిత్వశాఖ అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా ప్రభుత్వ రంగ సంస్థల్లో పునరుత్పాదక ఇంధన వినియోగానికి సంబంధించి జాతీయ స్థాయిలో స్ఫూర్తిదాయకమైన ప్రమాణాన్ని నెలకొల్పింది.

దేశవ్యాప్తంగా రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌కు అనువుగా ఉన్న 15,868 భవనాలను రైల్వే మంత్రిత్వశాఖ గుర్తించింది. ఇప్పటి వరకు 12,495 భవనాల్లో రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఇది గుర్తించిన భవనాల సంఖ్యలో 79 శాతంగా ఉంది. నిర్దేశించుకున్న 424 మెగావాట్ల లక్ష్యానికి గాను ఇప్పటికే 351 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని మంత్రిత్వశాఖ ప్రారంభించింది.

జాతీయ స్థాయిలో 77 కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో 39,135 భవనాలను గుర్తించారు. వాటిలో 25,984 భవనాలకు సౌర విద్యుద్దీకరణ పూర్తయింది. ఇది గుర్తించిన భవనాల సంఖ్యలో 66 శాతంగా ఉంది. జాతీయ స్థాయిలో సాధించిన ఈ విజయానికి రైల్వే మంత్రిత్వ శాఖ గణనీయమైన స్థాయిలో సహకారం అందించింది.

గుర్తించిన వాటిలో మిగిలిన భవనాలకు సైతం 2027 మార్చి నాటికి సౌర విద్యుత్ శక్తిని ఏర్పాటు చేయడానికి రైల్వే మంత్రిత్వశాఖ కట్టుబడి ఉంది. భారతదేశానికి పర్యావరణహితమైన, ఇంధన సామర్థ్యం ఉన్న, సుస్థిరమైన భవిష్యత్తును అందించడంలో తన అంకితభావాన్ని పునరుద్ఘాటించింది.

గిరిజన విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.

విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి.
విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్లు.
టోల్ ఫ్రీ 1800-425-3369...వాట్సాప్ +91 9493368361 ద్వారా సమస్యలు తెలపవచ్చు.
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.



ములుగు నవంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): గిరిజన విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

గిరిజన విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.

గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని విద్యానంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం తదితర అంశాలపై ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని, మౌలిక సదుపాయాల నిర్వహణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

అనంతరం ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి విద్యార్థుల సమస్యలను తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్ల సేవలను మంత్రి ప్రారంభించి, ఆయా నంబర్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు.

గురుకులాలు, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు తమ సమస్యలను 1800-425-3369 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి లేదా +91 9493368361 వాట్సాప్ నంబర్‌కు సందేశం పంపి తెలియజేయవచ్చని మంత్రి తెలిపారు. సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, మంత్రి సూచనలకు అనుగుణంగా విద్యాసంస్థల పనితీరు, విద్యార్థుల సంక్షేమం, ఉపాధ్యాయుల బాధ్యతలు, మౌలిక సదుపాయాల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ వైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారులు, సహాయ గిరిజన అభివృద్ధి అధికారులు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు, ఐటీడీఏ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు కంప్యూటర్ విద్యతో ఉపాధి అవకాశాలు మెరుగుపడాలి: మంత్రి సీతక్క



ములుగు నవంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసరలో విశ్వ ప్రగామి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ×రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరమని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరం కాకుండా ఉచిత శిక్షణ కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, స్వయం ఉపాధి దిశగా ఎదగాలని సూచించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడంలో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

రైతులకు మద్దతు ధర కల్పిస్తాం.. దళారులను నమ్మి మోసపోవద్దు
ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్గొండ, నవంబర్ 4: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే ప్రతి ధాన్యం గింజకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం తెలిపారు. గురువారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

బేతుపల్లి ప్రాజెక్టులో ఐదుగురు మత్స్యకారులు సురక్షితం

ఖమ్మం, నవంబర్ 5:మండలం బేతుపల్లి ప్రాజెక్టులో గల్లంతైన వారిలో ఐదుగురు మత్స్యకారులను ఎన్డీఆర్ఎఫ్ బృందం సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. ఇంకా ఆరుగురు చెరువులో చిక్కుకున్నట్లు సమాచారం. వారిని గుర్తించి రక్షించేందుకు సహాయక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.

తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బేతుపల్లి ప్రాజెక్టులో వరద ఉధృతి పెరిగింది. చేపల కోసం మత్స్యకారుల సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన వల వరద ఉధృతికి కొట్టుకుపోతుందన్న ఆందోళనతో పది మంది మత్స్యకారులు చెరువులోకి వెళ్లారు. అయితే నీటి ప్రవాహం పెరగడంతో వారు తిరిగి రావడం కష్టమైంది. సమాచారం అందుకున్న అధికారులు ప్రత్యేక పడవలతో పది మందితో కూడిన రెస్క్యూ బృందాన్ని పంపారు. ఈ క్రమంలో మత్స్యకారుల్లో ముగ్గురు మాత్రమే తిరిగి ఒడ్డుకు చేరుకున్నారు.

మిగిలిన వారి కోసం గాలిస్తున్న రెస్క్యూ బృందం ప్రయాణిస్తున్న పడవ చెరువు మధ్యలో బోల్తా పడటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. దీంతో మత్స్యకారులతో పాటు సహాయక బృందంలోని సభ్యుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సమాచారం అందుకున్న కలెక్టర్, సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. రాత్రి వది గంటల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం రంగంలోకి దిగింది. తాజాగా ఐదుగురు మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చింది. మరో ఆరుగురు ఇంకా చెరువులో ఉన్నట్లు సమాచారం రావడంతో వారి కోసం గాలింపు కొనసాగుతోంది.

ములుగు జిల్లా ఉద్యమకారుల అక్రమ అరెస్ట్



ములుగు నవంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): వెంకటాపూర్ మండలం లోని ఉద్యమకారు లను పోలీసులు గురువారం అక్రమ అరెస్ట్ చేసి ఎస్సై చల్లా రాజు ముందు బైండోవర్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అరెస్ట్ లు చేయించడం అప్రజాస్వామికమని ములుగు జిల్లా ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య పేర్కొన్నారు.ఉద్యమకారులు ఉద్యమ సమయంలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి తెలంగాణ సాధన కోసం పని చేస్తే ప్రభుత్వం ఇలా అక్రమ అరెస్ట్ లు చేయడం బాధాకరం అని అన్నారు అరెస్ట్ అయిన వారిలో మండల జెఏసి కన్వీనర్ నరేడ్ల వేణు బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్రా భద్రయ్య మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ జహీర్ పాషా ఉన్నారు.

గోవాలో 2026 నవంబర్ 5, 6 తేదీల్లో గనుల తవ్వకం శాఖ మంత్రుల 4వ సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 5:గనుల తవ్వకం శాఖ మంత్రుల 4వ సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం 2026 నవంబర్ 5వ, 6వ తేదీల్లో గోవాలో నిర్వహిస్తోంది. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల గనుల తవ్వకం శాఖ మంత్రులతో పాటు, కేంద్ర ప్రభుత్వం – రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సీనియర్ అధికారులు కూడా పాల్గొంటున్నారు.

రెండు రోజుల ఈ సమావేశంలో గనుల తవ్వకాల రంగానికి చెందిన వివిధ విషయాలపై రాష్ట్రాల గని తవ్వకం శాఖ మంత్రులతో పాటు సీనియర్ అధికారులు చర్చించడమే కాకుండా, తమ తమ ఆలోచనలను పరస్పరం తెలియజేసుకుంటున్నారు.

ఈ రంగం పురోగతి, ఈ రంగంలో ఉన్న అవకాశాలు, సవాళ్లపై సమావేశంలో చర్చిస్తున్నారు. దీంతో పాటు రాష్ట్రాలకు వాటి అనుభవాలను, అవి అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను, అత్యుత్తమ పద్ధతులను తెలియజేయవలసిందిగా కూడా ప్రోత్సహిస్తున్నారు.

వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాలుపంచుకొంటున్న నేపథ్యంలో, వివిధ రాష్ట్రాలు పరస్పర సహకారాన్ని పెంపొందింపచేసుకోవడానికి, భారతదేశ గని తవ్వకాల రంగంలో ముందు ముందు అభివృద్ధి, పరిణామక్రమంపై చర్చోపచర్చలను చేపట్టడానికి వీలు కలుగుతోంది.దేశంలో గని తవ్వకాల రంగాన్ని ఉమ్మడి ప్రాతిపదికన అభివృద్ధి పథంలో పయనించేటట్లుగా ప్రోత్సహించడంలోను, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు నడుం బిగించడంలో ఈ రంగం తోడ్పాటును నిర్ధరించడంలోను రాష్ట్ర ప్రభుత్వాలతో గనుల మంత్రిత్వ శాఖ కలసికట్టుగా నిరంతర అనుబంధాన్ని ఏర్పరుచుకొని, తన వంతు తోడ్పాటును తప్పక అందిస్తుండటాన్ని ఈ సమావేశం సూచిస్తున్నది.



ధన త్రయోదశి తో దీపారాధనకు శ్రీకారం

దీపావళి పండగ సందర్భంగా వరుసగా ఐదు రోజులు పర్వదినాలుగా భావించ బడుతున్న క్రమంలో మొదటిదైన ధన త్రయోదశి ప్రాముఖ్యతను సంత రించుకున్నది. ఆది వైద్యుడైన ధన్వంతరి జయంతి కావడం చేత ధన్వంతరి త్రయోదశిగా భావిస్తారు. అందుకే వైద్యులు ఘనంగా పూజిస్తారు. మహావిష్ణువు వామనావతారం ధరించి, బలిచక్రవర్తిని పాతాళానికి అణగదొక్కిందీ ఈరోజేనని ప్రతీతి. అందుకే 'త్రివిక్రమ త్రయోదశి'గా పిలవడమూ పరిపాటి. ఈ రోజుకు ధన్వంతరీ త్రయోదశి, యమ త్రయోదశి, కుబేర త్రయోదశి, ఐశ్వర్య త్రయోదశి వంటి పేర్లూ ఉన్నాయి. 'అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి. అకాల మత్యుభయాలు లేకుండా, సిరి సంపదలతో విలసిల్లాలి' అనే శుభాకాంక్షలకు నేపథ్యమే ధనత్రయోదశి పర్వదినం. సంపదలతో తుల తూగడానికి లక్ష్మీదేవినీ, సంపూర్ణ ఆరోగ్యంకోసం ధన్వంతరినీ, సుస్థిర ఆర్థిక వృద్ధికి కుబేరుణ్నీ, అపమృత్యు బాధలు తొలగడానికి యమధర్మరాజును వివిధ రీతుల్లో ధన త్రయోదశినాడు పూజించడం సాంప్రదాయం.

గుజరాతీయులకు సంవత్స రాది. అమావేర్ జ్యోతిషీ త్రయోదశిగా పేర్కొంది. అనగా పదమూడవ తిథి, పాశ్చాత్యులు పదమూడవ సంఖ్య మంచిది కాదని భావిస్తుండగా, హిందువులు మాత్రం మంచి రోజుగా తలుస్తారు. ధన త్రయోదశిని గుజరాతీయులు "ధన్ తేరస్" అని పిలుస్తారు. పొరుగు వారైన మహారాష్ట్రులు ధన త్రయోదశిని గొప్పగా జరుపు కుంటారు. ఆంధ్రావనిలోనూ పవిత్రమైన దినంగా ఆచరిస్తారు. ఈరోజు తమ ఇళ్ళను శుభ్ర పరుస్తారు. అలికి, కడిగి, ఇళ్ళముందు రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దుతారు. శుచిగా, శుభ్రంగా ఉంచితే లక్ష్మీదేవి తమ ఇంటికి రాగలదని విశ్వాసం. ఈనాటి నుండి దీపాలను వెలిగించడం ప్రారంభం అవుతుంది. ఈనాడు అభ్యంగన స్నానం చేసి, మంచి బట్టలు వేసుకుని, సుగంధ ద్రవ్యాలు రాసుకుని, ధన పూజ చేస్తారు. ఇంట్లో ఉన్న బంగారు, వెండి వస్తువులను పాలతో కడుగుతారు. శుభ్రంగా పూజా స్థలంలో ఉంచుతారు. షావుకార్లు వ్యాపారులు ఈదినం తమ



సరుకుల నిలువ, రొక్కం నిలువ సరి చూసుకుని, లక్ష్మీ పూజ చేస్తారు.

గుజరాత్, మహారాష్ట్రలలో, మాళవదేశంలో పండగ ఆచరణ అనాదిగా ఉంది. దీపావళి నుండి కొత్త ఖాతాలు, లెక్కలు ప్రారంభిస్తారు. వర్షాలు చాలా వరకు వెనకపట్టు పడుతుండడంతో, ఇక్కడు వెల్లవేసి, అలంకరణలు చేస్తారు. యమలోకం లోని పితరులు కూడా ఈ పండగకు తమ పూర్వ గృహాలకు తిరిగి వస్తారని మాళవ దేశస్తుల విశ్వాసం. ధన త్రయోదశి నాడు సాయంకాలం తమ ఇళ్ళ ముందు దక్షిణ దిశగా దీపాలు ఉంచుతారు. వచ్చే పితృ దేవతలకు దీపాలు దారి చూపిస్తా యని నమ్మకం. ఇంటి యజమాని, తల్లిదండ్రులు ఉంటే దక్షిణ దిక్కుగా పెట్టరు. ఈనాడు ఇంటిలో ఒక్క దీపమైనా పెడతారు. వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సహస్ర నామార్చ నలు, లక్ష్మీ సూక్త మూలమంత్ర సంపుటీకరణం శ్రీసూక్త పూజలు గావిస్తారు. ప్రత్యేక దీపాలంకరణ ఆరాధనలు నిర్వహిస్తారు. ఆయుర్వేద విజ్ఞానానికి ధన్వంతరి ఆరాధ్య దైవం. క్షీరసాగర మథనం సమ యంలో మహావిష్ణువు అంశావతారంగా అమృత కలశ హస్తుడై సమస్త జనావళికి రోగ నివారణ ద్వారా ఆరోగ్యాన్ని ప్రసాదించడానికి ధన్వంతరి ఆవిర్భవించిన దినాన్ని హిందువులు ధన త్రయోదశి అని పండుగ జరుపుకుంటారు. గృహాలలో, నదీ సాగర తీరాలలో, వైద్య శాలలలో తూర్పు దిక్కుగా కలశ స్థాపన చేసి, ధన్వంతరిని ఆవాహన గావించి, ధన్వంతరిని ధ్యానించాకనే యథాశక్తి షోడశోపచార సహిత పురుశసూక్త విధానంతో అర్చన జరిపి, మత్స్య పురాణాంతర శ్లోక పఠనం చేసి, గరుడ పురాణాంతర్గత ధన్వంతరి సార్థకత కథ పాఠాయణం చేసి, వైద్యులకు, పెద్దలకు తాంబూలాలు సమర్పించి, ఘృతయుక్త పెసర పులగం నివేదన చేసి, భుజించడం ఆచారం. అలాగే లక్ష్మీదేవి ధనప్రదాతగా ఆవిష్కారమైన రోజుగా, దన త్రయోదశినాడు బంగారు, వెండి ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దీంతో ఏడాది పొడవునా తమకు ధనలక్ష్మీ కృపాకటాక్షాలు చేకూరుతాయని విశ్వసిస్తారు...



-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

జాతీయ ఏక్తా దివస్ వేడుకల్లో సర్పంచ్ సుందరయ్య యాదవ్

గుజరాత్ వేడుకల్లో పాల్గొని వచ్చిన సర్పంచ్‌కు కలెక్టర్, ఎస్పీ అభినందనలు ప్రశంసా పత్రం అందజేసి సత్కారం



నల్గొండ, నవంబర్ 4: చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ఇటీవల గుజరాత్‌లో నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్?2026 వేడుకల్లో పాల్గొన్నారు.

నర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వచ్చిన ఆయనను గురువారం జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు. జాతీయ సమైక్యత, సమగ్రత సందేశాన్ని చాటిచెప్పే కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణమని సుందరయ్య యాదవ్ తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రూ.10 కోట్లతో రహదారి నిర్మాణం

కతాల్‌గూడ నుంచి రాజీవ్ స్వగృహ వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన



నల్గొండ, నవంబర్ 4:నల్గొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు.

పట్టణంలోని 11వ డివిజన్ మామిళ్లగూడ మీదుగా కతాల్‌గూడ నుంచి రాజీవ్ స్వగృహ వరకు ఈ రహదారిని నిర్మించనున్నారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఆయా ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అలీ అమేర్, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నఇందిరమ్మ ఇళ్లు

-పీడీఓ సంతోష్‌కుమార్

నిజామాబాద్, నవంబర్ 5: నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాలకు వరంగా మారుతోందని ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ అన్నారు.

భీమ్‌గల్ మండలం పురాణిపేట్ గ్రామంలో నూతనంగా మంజూరైన ఎనిమిది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గురువారం ఆయన భూమిపూజ చేశారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్లు మంజూరైన ఓ లబ్ధిదారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు. తమ సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వానికి, సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమ, ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఏ కలీం, తోట శంకర్, మల్లెల లక్ష్మణ్, పర్స అనంతరావు, అరిగెల జనార్దన్, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రేడ్?ఎ సూక్ష్మజీవుల పర్యవేక్షణ నిబంధనల కోసం షెడ్యూల్ ఎంలో సవరణలను ప్రతిపాదించిన కేంద్ర వైద్య శాఖ

న్యూఢిల్లీ, నవంబర్ 5:కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 1945 నాటి ఔషధాల నిబంధనల్లోని షెడ్యూల్-ఎంకు సవరణలను ప్రతిపాదించింది. ఈ మేరకు 2026 అక్టోబర్ 28న జీఎస్ఆర్ నంబర్ 953(ఈ) ద్వారా నోటిఫికేషన్ జారీ చేసింది. స్టెరైల్ ఔషధ ఉత్పత్తుల తయారీలో అనుసరించాల్సిన మంచి తయారీ పద్ధతులపై (జీఎంపీ) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సాంకేతిక నివేదికల శ్రేణి (టీఆర్ఎస్) నంబర్ 1044, అనుబంధం?2లో పేర్కొన్న మార్గదర్శకాలకు అనుగుణంగా.. గ్రేడ్?ఎ శుభ్రమైన ప్రాంతాల్లో సూక్ష్మజీవుల కాలుష్యానికి సంబంధించి నిర్దేశించిన పరిమితులను సవరించడం ఈ ప్రతిపాదన ఉద్దేశం.

షెడ్యూల్?ఎంలో ప్రస్తుతం నిర్దేశించిన సూక్ష్మజీవుల కాలుష్య పరిమితులకు, గ్రేడ్?ఎ ప్రాంతాల విషయంలో డబ్ల్యూహెచ్ఓ నిర్దేశించిన ప్రమాణాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను తొలగించడం ఈ ప్రతిపాదిత సవరణ లక్ష్యం. తద్వారా భారత నియంత్రణ నిబంధనలను అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావాలని భావిస్తున్నారు.

స్టెరైల్ ఔషధాల తయారీలో గ్రేడ్?ఎ ప్రాంతాలు అత్యంత కీలకమైనవి. ఈ ప్రాంతాల్లో బహిర్గతంగా ఉండే ఔషధ ఉత్పత్తులు, కంటైనర్లు, స్టెరిలైజ్ చేసిన భాగాలను నిర్వహిస్తారు. స్టెరైల్ ఔషధ ఉత్పత్తుల నాణ్యత, భద్రతను నిర్ధారించేందుకు ఈ ప్రాంతాల్లో సూక్ష్మజీవుల నియంత్రణను కఠినంగా అమలు చేయడం అత్యవసరం.

ప్రతిపాదిత సవరణ ద్వారా సవరించిన షెడ్యూల్?ఎం నిబంధనలను డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాలకు అనుగుణంగా తీసుకురావడంతో పాటు, దేశంలో స్టెరైల్ ఔషధాల తయారీని నియంత్రించే వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నారు. అలాగే డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రేడ్?ఎ ప్రాంతాల్లో గుర్తించే ఏదైనా సూక్ష్మజీవుల పెరుగుదలను దర్యాప్తు చేపట్టేందుకు ప్రేరేపించే అంశంగా పరిగణించే నిబంధనను కూడా ఇందులో పొందుపరిచారు.

ఔషధాల తయారీలో నాణ్యతా ప్రమాణాలను బలోపేతం చేయడం, దేశీయ నియంత్రణ నిబంధనలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్చడం, ఔషధ ఉత్పత్తుల నాణ్యత, భద్రతను నిర్ధారించడం ప్రతిపాదిత సవరణపై అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే వాటిని వాటాదారులు, ప్రజలు సమర్పించవచ్చు. ఈ మేరకు కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలోని అండర్ సెక్రటరీ (ఔషధ నియంత్రణ)కు, యూ-6, వర్క్ హాల్, సి వింగ్, మొదటి అంతస్తు, కర్తవ్య భవన్?1, న్యూఢిల్లీ?110001 చిరునామాకు పంపవచ్చు.

'నక్సల్ ముక్త భారత్'పై వార్తాలాప్ నిర్వహించిన పీఐబీ నాగపూర్: గడ్చిరోలిలో భద్రత, అభివృద్ధి, సామాజిక భాగస్వామ్యానికి ప్రాధాన్యమిచ్చిన కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబర్ 5:నక్సల్ రహిత భారత్ నిర్మాణంలో భద్రత కార్యకలాపాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పునరావాసం కీలకమైనవి: నాగపూర్ రేంజ్ స్పెషల్ ఇనిస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ సందీప్ పాటిల్

"నక్సల్ ముక్త భారత్" అంశంపై ఒక రోజు వార్తాలాప్ మీడియా వర్క్‌షాపును గడ్చిరోలి పోలీసుల భాగస్వామ్యంతో నాగపూర్ పత్రికా, సమాచార కార్యాలయం (పీఐబీ) నిర్వహించింది. 2026 నవంబర్ 4న గడ్చిరోలి పోలీను ప్రధాన కార్యాలయంలోని ఏకలవ్య హాలులో ఈ కార్యక్రమం జరిగింది. ఈ ప్రాంతంలో మారుతున్న భద్రత, అభివృద్ధి పరిస్థితులు, వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడంలో దేశం చేపట్టిన ప్రయత్నాల గురించి పోలీసు ఉన్నతాధికారులు, ఈ అంశంలో నిపుణులు, మీడియా నిపుణులు చర్చించారు. ఈ కార్యక్రమంలో గడ్చిరోలి జిల్లాకు చెందిన పాత్రికేయులు పాల్గొన్నారు.

విశిష్ట అతిథులకు స్వాగతం పలకడంతో ఈ కార్యక్రమం మొదలైంది. అనంతరం పీఐబీ నాగపూర్ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ అధికారి శ్రీ సౌరభ్ ఖేకడే ప్రారంభోపన్యాసం చేశారు. ప్రభుత్వానికి, మీడియాకు మధ్య అనుసంధాన వేదికగా వార్తాలాప్‌కు ఉన్న ప్రాముఖ్యాన్ని ఆయన వివరించారు. అలాగే ఈ ప్రాంతంలో చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధ పనుల గురించి కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో ప్రాంతీయంగా ఉన్న జర్నలిస్టులు పోషిస్తున్న పాత్ర గురించి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాగపూర్ రేంజ్ యాంటీ నక్సల్ ఆపరేషన్స్ ఏఎన్‌వో, స్పెషల్ ఇనిస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ సందీప్ పాటిల్ వర్చువల్‌గా పాల్గొన్నారు. అర్బన్ మావోయిజం, దాని విస్తృత పరిణామాల గురించి ఆయన మాట్లాడారు. నిరంతర ప్రయత్నాలు, నిబద్ధతతో కూడిన భద్రతా బలగాల కార్యకలాపాలు, జాతీయ ప్రాధాన్యమున్న అనేక కార్యక్రమాల ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం నుంచి నక్సల్ రహిత జిల్లాగా గడ్చిరోలి మారిందని ఆయన వివరించారు. భద్రతా దళాలు, సమర్థమైన పోలీసింగ్, అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన సమన్వయ విధానం ద్వారా శాశ్వతమైన మార్పును ఎలా తీసుకురావచ్చో గడ్చిరోలి ప్రయాణం నిరూపిస్తోందని ఆయన అన్నారు. నక్సల్ ముక్త భారత్ దిశగా సాగుతున్న దేశ ప్రయాణంలో గడ్చిరోలి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు.

సంఘటిత మావోయిస్టు నెట్‌వర్క్‌లు రాజ్యాంగ ప్రజాస్వామ్యానికి విసురుతున్న సవాళ్ల గురించి, మారుమూల ప్రాంతాల్లో సాయుధ కార్యకలాపాలకు అతీతంగా మావోయిస్టు ఉద్యమం విస్తరించిన విధానం గురించి ఆయన చర్చించారు.

మావోయిస్టుల నవాలుకు సంబంధించిన సంస్థాగత వ్యవస్థలు, సైద్ధాంతిక ప్రభావం, సంఘర్షణ ప్రభావిత ప్రాంతాలకు ఆవల పనిచేస్తున్న నెట్‌వర్క్‌లతో సహా దాని విస్తృత కోణాల గురించి ఆయన వివరించారు. భద్రతా చర్యలతో పాటు అభివృద్ధి, ప్రజా చైతన్యాన్ని కూడా మేళవించే సమగ్ర విధానం ద్వారా ఈ సవాలును ఎదుర్కోవాల్సిన ప్రాధాన్యం గురించి తెలియజేశారు.

వామపక్ష తీవ్రవాదానికి ప్రతిస్పందన కేవలం భద్రతా చర్యలకే పరిమితం కాకూడదని శ్రీ పాటిల్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయడం లాంటి ప్రయత్నాలు కూడా అందులో భాగంగా ఉండాలని శ్రీ పాటిల్ అన్నారు. భారత రాజ్యాంగం ద్వారానే నిజమైన విప్లవం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఆలోచనను భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

మావోయిస్టు ఆర్థిక కార్యకలాపాల గురించి విధాన విశ్లేషకులు శ్రీ పీవై రమణ చర్చించారు. వామపక్ష తీవ్రవాద ఆర్థిక కోణాలు, స్థానిక వనరులు, ఆర్థిక కార్యకలాపాలతో దానికున్న సంబంధాల గురించి అవగాహన కల్పించారు. ఈ చర్చలో ఖనిజ సంపద, స్థానిక ఆర్థిక నిర్మాణాలు, మావోయిస్టు కార్యకలాపాలతో ముడిపడి ఉన్న ఆర్థిక నెట్‌వర్క్‌ల ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా వివరించారు..

స్థానిక సమాజాలు, అభివృద్ధిపై ఇలాంటి కార్యక్రమాల ప్రభావాన్ని పరిశీలించడంతో పాటు, ఈ సంఘర్షణకు సంబంధించిన ఆర్థిక కోణాలను అర్థం చేసుకోవడం కూడా ముఖ్యమన్నారు. వామపక్ష తీవ్రవాద ఆర్థిక పరిణామాలపై మీడియా సమగ్రమైన అవగాహనతో, సమతుల్య దృక్పథంతో వార్తలు అందించాల్సిన అవసరాన్ని ఈ సమావేశం స్పష్టం చేసింది.

కార్యకలాపాల తీరుతెన్నుల గురించి, వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడంలో జిల్లా సాగించిన ప్రయాణం, ఏళ్లుగా మారుతున్న భద్రతా పరిస్థితుల గురించి గడ్చిరోలి పోలీసు సూరింటెండెంట్ శ్రీ ఎం రమేష్ వివరించారు.స్థిరమైన భద్రతా కార్యకలాపాలు, మెరుగైన నిఘా సమాచార సేకరణ, సమన్వయ చర్యల ద్వారా మావోయిస్టు కార్యకలాపాలను నియంత్రించడంలో సాధించిన పురోగతి గురించి వివరించారు. ఇటీవలి సంవత్సరాల్లో మావోయిస్టు క్యాడర్‌పై నిర్వహించిన ప్రధాన ఆపరేషన్లు, లొంగిపోతున్న వారి సంఖ్య పెరగడం తదితర ముఖ్యమైన పరిణామాల గురించి తెలియజేశారు.జిల్లాలో మారుతున్న భద్రతా పరిస్థితులకు, భద్రతా దళాలు చేపడుతున్న స్థిరమైన ప్రయత్నాల ద్వారా సాధించిన పురోగతికి ఉన్న ప్రాధాన్యం గురించి కూడా ఆయన మాట్లాడారు. మావోయిస్టు సంస్థల్లో కొత్త నియామకాలను అడ్డుకోవడం, లొంగిపోయేలా క్యాడర్‌ను ప్రోత్సహించి ప్రధాన జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చేలా ప్రోత్సహించడంపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని కూడా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఉద్యమకారుడి అరెస్టు, బైండోవర్‌పై బీఆర్ఎస్ నేతల ఖండన

పత్తి గోపాల్‌రెడ్డిపై చర్యలు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్

నిజామాబాద్, నవంబర్ 5: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా నాయకుడు పత్తి గోపాల్‌రెడ్డిని అరెస్టు చేయడంతో పాటు బైండోవర్ చేయడాన్ని బీఆర్ఎన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమకారుల పట్ల ఇలాంటి చర్యలు చేపట్టడం బాధాకరమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, ఉద్యమకారుల గొంతును అణచివేసే విధంగా వ్యవహరించడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పత్తి గోపాల్‌రెడ్డిపై తీసుకున్న బైండోవర్ చర్యలను వెంటనే ఎత్తివేయాలని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన డీఎస్ఓ

మహబూబ్‌నగర్, నవంబర్ 5: కేటరింగ్ బిల్లులను ప్రాసెస్ చేసి, చెక్కులు జారీ చేసేందుకు లక్ష రూపాయల లంచం తీసుకుంటూ జిల్లా యువజన, క్రీడల అధికారి, కంప్యూటర్ ఆపరేటర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

గురువారం మహబూబ్‌నగర్ జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

మహబూబ్‌నగర్ జిల్లా యువజన, క్రీడల అధికారి జె. రాజశేఖర్ రెడ్డి (ఏ-1), కంప్యూటర్ ఆపరేటర్ జి. ఉమేష్ (ఏ-2) బాధితుడికి సంబంధించిన కేటరింగ్ పనుల బిల్లులను ప్రాసెస్ చేసి, చెక్కులు జారీ చేసేందుకు రూ.1,00,000 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.

బాధితుడి ఫిర్యాదుతో ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో అధికారులు పక్కా ప్రణాళికతో దాడి నిర్వహించారు. ఈ క్రమంలో ఫిర్యాదుదారుడి నుంచి లక్ష రూపాయలు తీసుకుంటుండగా ఇద్దరు నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకున్నారు.

రెండో దశలో 114 భూముల వేలం: రిజర్వు ధరపై 17.96 శాతం అధికంగా లభించిన ప్రీమియం

న్యూఢిల్లీ, నవంబర్ 5:విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని నిర్వహించే రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) భూముల రెండో దశ ఈ-వేలం 2026 నవంబర్ 3న విజయవంతంగా పూర్తయింది. భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ రంగ సంస్థల విభాగం పరిధిలో కార్యకలాపాలు నిర్వహించే నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్ (ఎన్ఎల్ఎంసీ) ఈ-వేలాన్ని నిర్వహించింది.

నిర్మాణాత్మకమైన, పారదర్శకమైన, పోటీతత్వంతో కూడిన సాంకేతిక ఆధారిత వేలం ప్రక్రియ ద్వారా వినియోగంలో లేని అదనపు ప్రభుత్వ ఆస్తుల నుంచి ఆదాయాన్ని సమకూర్చుకోవడాన్ని సులభతరం చేసేలా ఎన్ఎల్ఎంసీ ప్రయత్నాలు చేపడుతోంది. వీటిలో భాగంగా నిర్వహించిన రెండో దశ ఈ-వేలం విజయవంతం అయింది.ఈ వేలంలో 114 భూములను విక్రయించేందుకు రూ.184.8కోట్లు రిజర్వు ధరగా నిర్దేశించారు. ఈ భూములకు బిడ్ల విలువ రూ.218 కోట్లుగా నమోదయింది. మొత్తం రిజర్వు ధర కంటే బిడ్ల ద్వారా 17.96 శాతం అధిక ప్రీమియం లభించింది. ఇది పోటీతత్వంతో కూడిన బిడ్డింగ్‌ను, సమర్థమైన మార్కెట్ ఆధారిత ధర నిర్ణయాన్ని తెలియజేస్తోంది.రెండో దశలో నమోదైన అత్యధిక బిడ్ ధర చదరపు గజానికి రూ. 1,82,650. ఒక ప్లాట్‌కు రిజర్వ్ ధర కంటే గరిష్ఠంగా 67.65 శాతం అదనపు ధర లభించింది. విశాఖపట్నంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న భూములపై మార్కెట్ ఆసక్తిని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. అలాగే మిగులు ప్రభుత్వ ఆస్తుల ఆర్థిక విలువను వెలికితీయడంలో పారదర్శకమైన, పోటీతత్వంతో కూడిన ఈ-వేలం విధానం ఎంత సమర్థంగా పనిచేస్తుందో కూడా ఇవి తెలియజేస్తున్నాయి.మొదటి దశలో మొత్తం రూ. 312.48 కోట్ల రిజర్వ్ ధరకు గాను 150 భూములను విజయవంతంగా వేలం వేసి రూ. 366.33 కోట్ల బిడ్ విలువను ఎన్ఎల్ఎంసీ సాధించింది. విజయవంతమైన బిడ్లు రిజర్వ్ ధర కంటే సగటున 17.23 శాతం అధిక ప్రీమియాన్ని నమోదు చేశాయి. అత్యధిక వేలం ధర చదరపు గజానికి రూ.1.80 లక్షలకు పైగా నమోదైంది.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hydera bad-500020. Telang ana. 'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93.
E-mail :netinijam93 @gmail.com.